## టీ స్టాల్‌లోకి దూసుకెళ్లిన టిప్పర్

రేణిగుంట జూన్ 23 ప్రభాతవార్త




రేణిగుంట మండలం కరకంబాడి శ్రీ కట్ట పుట్టాలమ్మ దేవస్థానం ఎదురుగా రోడ్డు పక్కన ఉన్న టీ స్టాల్(ఇరానీకేఫ్) లోకి సోమవారం ఓ టిప్పర్ లారీ అదుపుతప్పి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హాని జరగలేదు. లారీ టీ స్టాల్ లోకి తీసుకెళ్లడంతో టీ తాగుతున్న వారు, స్టాల్లో పనిచేస్తున్న సిబ్బంది భయంతో పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న తెలుసుకున్న అర్బన్ పోలీసులు సీఐ జయచంద్ర ఆదేశాల మేరకు సంఘటన చేరుకొని పరిస్థితులను సమీక్షించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




## లారీలో అగ్ని ప్రమాదం

గూడూరు, జూన్ 23, ప్రభాతవార్త



గూడూరు మండల పరిధిలోని చెమిర్తి గ్రామ సమీపన లారీ అగ్ని ప్రమాదానికి గురైన సంఘటన చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ వివరాల మేరకు గూడూరు మండలంలోని తుంగపాళెం గ్రామ సమీపంలోని ఓ పరిశ్రమ నుంచి హైడ్రోక్లోరిక్ యాసిడ్ లోడులో లారీ కర్నూలుకు వెళుతుంది. లారీ చెమిర్తి గ్రామ సమీపానికి రాగానే ఇంజన్లో వైర్లు షాట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించడంతో డ్రైవర్ క్యాబిన్, టైర్లు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. దీంతో పెను అగ్నిప్రమాదం తప్పింది. ఈ సంఘటన ఎవరు గాయపడలేదు. ఈ ప్రమాదం వలన సుమారు రూ. 9 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు అగ్నిపమాపక శాఖ అధికారి రమణయ్య తెలిపారు.




కారు(ఫైల్)

# అదే పోరబాట్లు!

### అలిపిరిలో తనిఖీకేంద్రం దాటేస్తున్న అన్యమత లోగోల,గుర్తుల వాహనాలు

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

ఒకటా... రెండా నెలలో పదివరకు వరుస తప్పిదాలతో అన్యమతానికి సంబంధించిన లోగోలు, చిత్రాలు కలిగిన,ఏకంగా గుర్తులతో ఉండే దండలతో యధేచ్ఛగా వాహనాలు తిరుమలకు చేరుకుంటున్నాయి. కొండపైకి చేరిన తరువాత కాటేజీల మధ్యలో ఆపివున్న,ఏటిసి కారు పార్కింగ్,కౌస్తుభం,నందకం పార్కింగ్ప్రాంతాల్లో ఈ వాహనాలను తోటి భక్తులే గమనించి భద్రత సిబ్బందికి ఫిర్యాదు చేస్తుడంటంతో వెలుగుచూస్తున్నాయి. ఇంకా కొందరు భక్తులు ఏకంగా తమ సెల్‌ఫోన్‌లలో ఇలాంటి అన్యమత ఫోటోలు,లోగోలు,గుర్తులను చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తున్నారు. తాజాగా శుక్రవారం సాయంత్రం కర్నాటక భక్తులు వచ్చిన ఓ కారులో అన్యమత లోగో ఉండటంతో తిరుమలలో పెద్ద దుమారం రేపింది. అసలు ఈకారును అలిపిరి తనిఖీ కేంద్రంలో ఎలా తనిఖీచేయకుండానే అనుమతించారనేది పెద్ద చర్చ,రచ్చగా మారింది. అయినా అలిపిరిలో మూడంచెల తనిఖీలు చేస్తున్నా వాహనాల ముందు భాగంలో,వెనుకభాగంలో ఉన్న ఇటువంటి స్టిక్కర్లు, లోగోలను ఎందుకు గుర్తించలేకపోతున్నారనేది భద్రత సిబ్బందికి అనుమానం రేకెత్తిస్తోంది. పనిగట్టుకుని ఎవరైనా ఇలాంటివి భద్రత వైఫల్యాలను తేటతెల్లం చేస్తున్నారా?అనే ప్రశ్న ఉద్భవిస్తోంది. ప్రపంచ ప్రసిద్ద హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు రోజుకు 80వేలమంది వరకు యాత్రికులు వస్తున్నారు. 15వేలవరకు యాత్రికుల వాహనాలు, ట్యాక్సీలు అలిపిరి టోల్‌గేట్ మీదుగా చేరుకుంటున్నాయి. ఇక్కడ ప్రతిరోజూ తెల్లవారుజామున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు నిరంతరాయంగా వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. వీటిని నిశితంగా తనిఖీ చేసిన తరువాతే తిరుమలకు అనుమతిస్తారు. ఈ నేపథ్యంలో గత కొంతకాలంగా అన్యమత లోగోలతో,స్టిక్కర్లతో ఉన్న వాహనాలు ఏకంగా కొండపైకి చేరుకుని కాటేజీల వద్ద పార్కింగ్‌ల్లో , ఆలయం ముందువరకు రావడం పరిపాటిగా మారింది. ఇద్దరు ప్రముఖులు నడకదారిలో ఫ్రాంక్ వీడియోలు తీసి పోస్టుచేయడం సంచలనం కలిగించింది. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా కొందరు వ్యవహరిస్తున్నా టిటిడి మాత్రం నామ మాత్రంగా స్పందించడం పరిపాటిగా మారింది. ఇలాంటి చట్ట వ్యతిరేక, ఆలయ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారనే విమర్శలు భక్తుల నుండి వినిపిస్తోంది. గతంలో భక్తుల మనోభావాలతో కర్నాటక యూట్యూబర్ ఫ్రాంక్ చేయడం, మహారాష్ట్రకుచెందిన ఓ యూట్యూబర్ ఆలయం పరిసరాలు చిత్రీకరించడం దుమారం రేపింది. కొండపై అత్యంత భక్తిప్రపత్తులతో వ్యవహరించాల్సి ఉండగా భక్తిని పక్కకు నెట్టేసి ఇష్టానురీతిలో వ్యవహరిస్తున్నారు. తిరుమల ఆలయ పవిత్రత, భద్రత దృష్ట్యా ప్రత్యేకంగా ముఖ్యభద్రతనిఘా విభాగం ఏర్పాటుచేసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో, భక్తుల భద్రతలో పోలీసులు కీలకం. అలాంటిది విజిలెన్స్ పర్యవేక్షణ ఉండటంతో పోలీసులు చేతులుముడుచుకుని ఉండాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్న, పవిత్రతను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న వారిపై వెనువెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు అభిప్రాయం.

# కూటమి పార్టీలో గులాంగిరి

### ప్రతిపక్ష పార్టీ సైకో తనం
### ప్రజలకు దిక్కు ఒక్క కాంగ్రెస్ పార్టీయే : షర్మిలారెడ్డి



శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజలు ఎన్నో ఆశలతో గెలిపించుకున్న కూటమి ప్రభుత్వం కేంద్రంలోని బిజెపికి గులాంగిరి చేస్తున్నారని, ప్రజల పక్షాన పోరాడాల్సిన ప్రతిపక్ష వైకాపా నాయకుడు ఇంకా తన సైకో బుద్దులను మానుకోలేదని పర్యటనల పేరుతో ప్రజల ప్రాణాలను తీస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం ఇక్కడి ఆర్‌జిఆర్ కళ్యాణ మండపంలో తిరుపతి జిల్లా పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బాలగురవంబాబు పర్యవేక్షణలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయ కర్త తలపా దామోదర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సభకు మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ ఓ సామాన్య కార్యకర్తగా జనం మధ్యలోకూర్చోటం చర్చనీయాంశంగా మారింది.పార్టీలోని అంతర్గత విభేదాలకు నిదర్శనంగా దర్శనమిచ్చింది.ఈ సభలో షర్మిలా మాట్లాడుతూ నేడు ప్రజల పక్షాన పోరాటాలు సాగించేది,అధికారులను అధికార కూటమి పార్టీలను నిలదీసేది ఒక్క కాంగ్రెస్ పార్టీయే అన్నారు.ఎన్నో ఆశలు,ఆశయాలతో తిరుగులేని అధికారాన్ని ప్రజలు కట్టబెడితే కూటమి నాయకులు నిత్యం కేంద్రంలోని ప్రధాని భజన చేస్తూ ఆయన గులాంగిరి చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**మాజీ సిఎం తీరు మారదు: ఆయనో సైకో:**

ఈ సభలోనూ, మీడియా సమావేశంలో షర్మిలారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఐదేళ్ళు పరిపాలించిన జగన్మోహన్‌రెడ్డి తన సొంత సామ్రాజ్యాన్ని నడిపారు. ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకొని రాష్ట్రాన్ని దోచుకున్నారు. నేడు ప్రతి పక్షంలో ఉంటూ తనను కేసుల నుంచికాపాడుకోవటానికి మోదీ దత్త పుత్రుడుగా వ్యవహారిస్తున్నారని వివరించారు.జగన్‌మోహన్‌రెడ్డి నేరస్తుల కుటుంబాలకు మద్దతుగా ఉంటూ పరామర్శకు అంటూ ఓ నిరుపేద ప్రాణాలు పోగొట్టారన్నారు.ఆయన కారు కింద పడి ప్రాణాలు కొల్పోతే కనీసం మానవత్వంగా కూడా వ్యవహారించలేదన్నారు. దీన్ని బట్టి ఆయన సైకో తనం తెలుస్తుందన్నారు.అధికారంలో ఉన్నపుడు పరదాల చాటున పర్యటించిన ఆయన నేడు రోడ్డుమీదకు వచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ధ్వజమెత్తారు.అధికారం కొల్పోగానే బల ప్రదర్శనల పేరిట శవరాజకీయాలు చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేసారు.ప్రభుత్వం స్పందించి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడే జగన్ సభలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వరాదని షర్మిల పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బాలగురువం బాబు,శ్రీకాళహస్తి నాయకకుడు దామోదర్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షుడు శబరి రాజన్,కరీముల్లా, దాసరి రత్నం, వీరమోహన్, ఫయాజ్, సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ

# ఉద్యోగులపై వివక్ష ??

### -వార్డు సచివాలయ ఉద్యోగులకు ఒక న్యాయం
### గ్రామ సచివాలయ ఉద్యోగులకు మరో న్యాయమా..
### -తీవ్ర మానసిక ఒత్తిడిలో గ్రామ సచివాలయ సిబ్బంది



చిట్టమూరు జూన్ 23 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం గ్రామ సచివాలయాల సిబ్బంది పై వివక్ష చూపుతోందని ఆంధ్రప్రదేశ్ గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం పేర్కొంది.ఆమెరకు ప్రచురణార్థం ఒక ప్రకటన విడుదల చేసింది. బదిలీల ప్రక్రియలో వార్డు సచివాలయ ఉద్యోగులకు గ్రామ సచివాలయ ఉద్యోగులకు తేడా ఉండడంతో గ్రామ సచివాలయ ఉద్యోగులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురువుతున్నట్లు తీవ్ర మనోవేదనకు ప్రకటనలో తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో , అక్షరాస్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యక్రమాలను , ప్రభుత్వ పథకాలను పెద్ద ఎత్తున సక్సెస్ చేయడం తదితర కార్యక్రమాలలో కీలక పాత్ర పోషించిన గ్రామ సచివాలయ ఉద్యోగులను ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా ఇబ్బందిపెట్టే ప్రధాన ఉద్దేశటగా బదిలీలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని ప్రజల గడప వద్దకు చేరుస్తున్నందుకు బహుమానంగా గ్రామ సచివాలయ ఉద్యోగుల బదిలీలో వివక్షత తగదన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడేలా కూటమి ప్రభుత్వ వైఖరిని మార్చుకుని గ్రామ సచివాలయ ఉద్యోగులుకు కూడా సొంత మండలంలో పనిచేసుకోవటానికి వెసులుబాటు కల్పిస్తూ అధికారులు చర్యలు తీసుకోవాలని కూడా ప్రకటనలో పేర్కొన్నారు. గత కొంతకాలంగా గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులు సొంత మండలంలోని తమకు అవకాశం కల్పించాలంటూ ప్రభుత్వానికి విన్నతిస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వార్డు సచివాలయాలకు ఒక విధంగా గ్రామ సచివాలయ ఉద్యోగులకు మరో రకంగా జీవోను విడుదల చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్లోని గ్రామ సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు సోమవారం వార్డు,గ్రామ సచివాలయాల సిబ్బంది మంత్రి డోల బాలాంజనేయ వీర స్వామిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయ సంఘం నేతలు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి సొంత మండలాల్లో అవకాశం కల్పించాలని లేని నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా మండలాలు, కలెక్టరేట్ల వద్ద ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు..

# అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి



తిరుపతి కలెక్టరేట్, జూన్ 23 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పథంతో వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమ వారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కార్యాల యంకు మారుమూల ప్రాంతాల నుంచి 244 అర్జీ లు అందాయి. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు, తహాశీల్దార్లు, ఎంపీడీవోలు, తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, శివశంకర్ నాయక్, సుధారాణి, రోజ్‌మాండ్ తదితరులు పాల్గొన్నారు.

### తిరుచానూరు పంచాయతీలో

# ఇంటి పన్నుల గోల్‌మాల్!!

### రూ.లక్షలకు పైగా స్వాహా చేసినట్లు సమాచారం
### గత ఇవో రాతపూర్వకంగా పైఅధికారికి ఫిర్యాదు

తిరుపతి, జూన్ 23 ప్రభాతవార్త:

తిరుచానూరు గ్రామ పంచాయతీలో ఇంటిపన్నులు గోల్‌మాల్ పెద్దఎత్తున జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. పన్నులు వసూలు చేసే అధికారి దాదాపు రూ.20లక్షలకు పైగా స్వాహా చేసినట్లు అప్పటి ఇవో తనపై అధికారికి వ్రాతపూర్వకంగా సమాచారం ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. తిరుచానూరు గ్రామ పంచాయతీ రాష్ట్రంలోనే అతిపెద్ద పంచాయితీ. జనాభలోను, ఓటర్లులోను, ఆధాయంలోను అతిపెద్ద పంచాయతీ తిరుచానూరు. కానీ ఇక్కడ జరిగే ప్రతిధి అవాంఛనీయమే. టెండర్స్ దగ్గర నుంచి, అప్రూవల్స్, ఇంటిపన్నులు తదితర పన్నులు ట్రెజరీకి చెల్లించడంలో అంతా మోసపూరితమేనని స్వయంగా సంబంధిత అధికారి తెలియజేయడం వెనక అంతర్యం మతలబు ఏమిటో ఉన్నతాధికారులు తెల్చాల్చి ఉంది. ఉన్నతాధికారులు తిరుచానూరు ఇంటి పన్నుల గోల్‌మాల్‌పై పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరుపుతారా! లేక విచారణ పేరుతో అంతమోదిస్తారో వేచిచూడాలి.

# సమస్యలకు సత్వర పరిష్కారం

### - జాయింట్ కలెక్టర్ విద్యాధరి

చిత్తూరు, జూన్ 23 ప్రభాతవార్త:

సమస్యలపై ప్రజల నుండి అందిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను సత్వరం పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ఆధ్వర్యంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు హాజరై తమ సమస్యలను జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలన్నారు. అలాగే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని, ప్రతి అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, సమస్యలను త్వరితంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు అర్డీఓ శ్రీనివాసులు, డిప్యుటీ కలెక్టర్లు అనుపమ, విజయలక్ష్మిలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 283 సమస్యలు**



కలెక్టరేట్‌లో సోమవారం జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ఆధ్వర్యంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు జిల్లా నలు మూలల వున్న ప్రజల నుండి సమస్యలపై అధికారులకు 283 అర్జీలు అందాయి. ప్రజల నుండి సమస్యలపై అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యను గుర్తించి సత్వరం పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా రెవెన్యూ, సర్వే శాఖలకు సంబంధించి 213 అర్జీలు అందాయి. అలాగే పోలీసు శాఖ 14, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 25, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 7, గురుకులం 8, పశుసంవర్ధకశాఖ 3, రిజిస్ట్రార్ శాఖ 2, ఎస్పిడిసిఎల్ 2 సమస్యలు అందాయి.

# భక్తుల సదుపాయాలకే పెద్దపీట

### ఇఓ డి.బాపిరెడ్డి



శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త

సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు పాతిక వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఇఓ వివరించారు. రాహుకేతుదోష నివారణ పూజలు 5500 జరిగాయి. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 146 టిక్కెట్లు కొనుగోలు చేసి దర్శనం చేసుకున్న ప్రత్యేక భక్తులు 7వేలు ఉన్నారని తెలిపారు. వచ్చిన భక్తులకు మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించిన ప్రతిపాదనలన్నింటికి దేవాదాయ శాఖ కమిషనర్‌నుంచి అనుమతులు లభించాయని ఆయన వివరించారు.శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదాయాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని,అలాగే భక్తుల సంఖ్య కూడా పెరుగుతుందని వచ్చే భక్తులకు సకల సదుపాయాల కల్పనకే పెద్దపీట వేసున్నామని ఆలయ కార్యనిర్వహాణాధికారి డి.బాపిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాశ్వత అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం తమంతట తాము నిర్ణయాలు తీసుకోలేమని ప్రతిపాదనలు దేవాదాయశాఖకు పంపి అనుమతి వచ్చిన తరువాత అమలు చేయాల్సి ఉందన్నారు.

**అన్నికౌంటర్లు ఒకే చోట:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి తిరుమల వాతావారణం కల్పించుటకు స్థానిక శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి సూచనలతో ప్రణాళికలు రూపొందించి అమలుకు ప్రయత్నిస్తున్నామన్నారు.ఆలయంలోపల ఎలాంటి కౌంటర్లు, సేవా కౌంటర్లు లేకుండా ఒకే చోట అన్ని కౌంటర్లు ఉండేటట్లు అంచనాలు తయారుచేసామన్నారు. ఒకటి,రెండవ గేట్ల మధ్య అన్ని కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇక్కడే భక్తులు సెదతీరేవిధంగా సెల్లార్లు ఏర్పాటు చేస్తున్నామని ఇఓ బాపింరెడ్డి తెలిపారు. ఇందుకు కమిషనర్ నుంచి అనుమతి లభించిందన్నారు.పరిపాలనలో సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే యుద్ద ప్రాతిపదికపై పరిష్కరిస్తున్నట్లు వివరించారు. కాగా భక్తులకు వేసవి కాలంలో ఇబ్బందుల్లేకుండా ఆలయం లోపల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్యూలైన్లలో భక్తులకు మంచినీటితో పాటు ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వచ్చిన భక్తులకు నాణ్యమైన భోజనాలు అందిస్తున్నామని తెలిపారు.




# సర్కారుపై యువత పోరు

### - ఫీజు రీఎంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి బకాయిలకు డిమాండ్
### - స్పందించకుంటే ఉద్యమ బాట
### - అమూల్ డైరీ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

చిత్తూరు, జూన్ 23 ప్రభాతవార్త:

యువత, నిరుద్యోగుల పట్ల కూటమి సర్కారు అవలంబిస్తున్న మెండి వైఖరిని నిరసిస్తూ సోమవారం చిత్తూరు వైకాపా యువజన విభాగం ఆధ్వర్యంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. చిత్తూరు అమూల్ డైరీ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ కలెక్టరేట్ వరకు సాగింది. కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం వైఎస్ఆర్ యువజన విభాగం రీజినల్ కో-ఆర్డినేటర్ హేమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంను ఉద్దేశించి హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి సర్కారు కొత్తగా ఉద్యోగాలు ఇవ్వకుండా, ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. అలాగే వున్న ఉద్యోగాలను తొలగిస్తూ లక్షల మంది యువత పొట్ట కొడుతుందని ఆరోపించారు. విద్యాదీవెన, వసతి దీవెన అందక చదువుకుంటున్న లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన పథకాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదని, సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అధిక వడ్డీలకు అప్పు చేసి ఫీజులు కట్టాల్సిన పరిస్థితి నెలకొందని ధ్వజమెత్తారు. 2024-25 విద్యాసంవత్సరానికి ఫీజు రీఎంబర్స్‌మెంట్ కింద రూ.2,800 కోట్లు, హాస్టల్ మెయింటెనెన్స్ ఖర్చులు రూ.1,100 కోట్లు కలిపి మొత్తం రూ.3,900 కోట్లు చెల్లించాల్సివుందన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వం చెల్లించాల్సివుంటే సర్కారు బడ్జెట్‌లో కేవలం 2,600 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసిందని ఆరోపించారు. ఈ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన అనంతరం 2.66 లక్షల మంది వాలంటీర్ల ఉద్యోగాలు మాయం అయ్యాయని, వాలంటీర్లను ఈ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. అలాగే ఏపి బేవరేజెస్ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 18 వేల మందిని, ఫైబర్ నెట్‌లో విధులు నిర్వహిస్తున్న మరో 2 వేల మందిని ప్రభుత్వం ఇంటికి పంపిందని ఆరోపించారు. అలాగే ఎండియూ వాహనాలను రద్దు చేయడంతో 20 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి ఇప్పటి వరకు ప్రకటించలేదని, సత్వరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించేవరకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఈ హామీని సత్వరం అమలు చేయాలని, ఈ పథకం కింద 57 వేల కోట్ల రూపాయలు అవసరం అయితే బడ్జెట్‌లో ఒక్క పైసా కేటాయించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైకాపా యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శులు చెంగారెడ్డి, కిషోర్, దొరబాబు, పలమనేరు నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్, జిడినెల్లూరు నియోజకవర్గ అధ్యక్షులు కిషోర్‌రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులు కిరణ్‌కుమార్, పూతలపట్టు నియోజకవర్గ అధ్యక్షులు తేజరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రూపేష్, సుబ్బనాయుడు, ప్రధాన కార్యదర్శులు పగడాల శివ, బావాజీ, మండల అధ్యక్షులు గజేంద్ర, నవీన్‌రెడ్డి, స్టాండ్లీ, ఢిల్లీ బాబు, లోకనాథమ్, విద్యార్థి సంఘ నాయకులు కళ్యాణ్, భరత్, కందల నరేష్, మహేష్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, సుమంత్, మనోజ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు స్థల అన్వేషణ

శ్రీరంగరాజపురం, జూన్ 23 ప్రభాతవార్త:

జిడినెల్లూరు నియోజకవర్గ పరిధిలో పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్, జిడినెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ విఎం థామస్ శ్రమిస్తుండటంతో అందుకు అనుగుణంగా రెవెన్యూ అధికారులు ఎస్ఆర్ పురం మండల పరిధిలో పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు అనువైన స్థలం కోసం అన్వేషణ ప్రారంభించారు. ఈ మేరకు గత మూడు రోజులుగా తహసిల్దారు లోకనాథపిళ్ళై మండల పరిధిలో ఏ ప్రాంతంలో పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ భూమి అందుబాటులో వుందనే విషయంపై ఆర్ఐ,విఆర్ఓలతో కసరత్తు చేపట్టారు. శ్రీరంగరాజపురం, దాసరిపాళెం, దాసరిగుంట ప్రాంతాల్లో పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు అవసరమైన భూమి వుందని భావించి ఈ గ్రామాల రికార్డుల్లో ఏ మేరకు అక్కడ భూమి అందుబాటులో వుంటుందనే విషయంపై సమగ్రంగా లెక్కించారు. ఈ మేరకు సోమవారం తహసిల్దారు లోకనాథపిళ్ళైతో పాటు సర్వేయర్ కృష్ణమూర్తి, జిడినెల్లూరు సర్వేయర్ సునీత,



జయచంద్రలు భూమిని గుర్తించే పనిలో నిమగ్నం అయ్యారు. తహసిల్దారు కార్యాలయంలో రికార్డుల్లో భూమిని గుర్తించి ఆ మేరకు స్కేచ్‌లు, రికార్డులతో భూమి వున్న చోటుకు వెళ్ళి వీరు పరిశీలించారు.

## చిత్తూరులో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాస్ దివస్

చిత్తూరురూరల్, జూన్ 23 ప్రభాతవార్త:



దేశ వ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన వ్యక్తి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని భాజపా నాయకులు అట్లూరిశ్రీనివాసులు, చందు, రామభద్రలు కొనియాడారు. సోమవారం గాంధీ విగ్రహం ఎదుట జన సంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివస్ పురస్కరించుకొని బిజెపి చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షులు జి షణ్ముగం ఆద్వర్యంలో ఆయన చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోకుల్‌యాదవ్, వేణుగోపాల్, సత్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఫ్యాక్టరీ యజమాన్యానికి తాసిల్దార్ మందలింపు

పూతలపట్టు, జూన్ 23, ప్రభాతవార్త

పూతలపట్టు మండలం ఎర్ర చెరువుపల్లి సమీపాన ఉన్న గ్లోబల్ ఫ్యాక్టరీ వద్ద పూతలపట్టు మండలం చెందిన మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం రైతుల ధర్నా చేశారు. మాజీ బిజెపి మండల అధ్యక్షుడు లంకె పల్లి సోమశేఖర్ చౌదరి మాట్లాడుతూ గ్లోబల్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు భోజనం, నీరు సౌకర్యం అందించలేదని తెలియజేశారు సమాచారం అందుకున్న పూతలపట్టు తహసిల్దార్ రమేష్ బాబు ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు అందజేయాలని గ్లోబల్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి తాసిల్దార్ తెలియజేశారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో కెడిసి విద్యార్థుల ప్రతిభ



కుప్పం, జూన్ 23 ప్రభాతవార్త

తిరుపతి ఎస్వీయు విడుదల చేసిన డిగ్రీ మూడో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో కుప్పం డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్ తెలిపారు. బికాం(సిఎస్)లో అజీజున్నిసా 9.08పాయింట్లు, దివ్యశ్రీ 9.05, బిబిఎలో దేవ వర్షిని 8.86, హేమలత 8.86, యువశ్రీ 8.52, బిఎస్సీ (సిఎస్)లో మాధవి 8.58, భరత్ 8.37, బిఎస్సీ (కెమిస్ట్రీ)లో గీతిక 8.58, స్వర్ణ 8.08, బిసిఎలో సంధ్య 8.55, ధరణి 8.36, హేమలత 8.36 పాయింట్లతో టాపర్లుగా నిలిచారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్, వైస్ ఛైర్మన్ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ సుధారాణి అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

కుప్పం, జూన్ 23 ప్రభాతవార్త



భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డా॥ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తులసినాథ్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి ఆయన పూజలు చేసి ఘన నివాళులు అర్పించారు. ముఖర్జీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## పాఠశాల విలీనం చేయరాదంటూ నిరసన



పలమనేరు,జూన్ 23,ప్రభాతవార్త:

పలమనేరు మండలం కొలమాసనపల్లె పంచాయితీలో పాఠశాలను విలీనం చేయరాదంటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సోమవారం నిరసన వ్యక్త చేశారు. కొలమాసనపల్లె పంచాయితీ అయ్యంరెడ్డిపల్లె గ్రామంలో ఉన్న పాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులు ఉండగా ఆ పాఠశాలను శ్రీరంగరాజపురం ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.దీంతో విలీనాన్ని నిరసిస్తు అయ్యంరెడ్డిపల్లె గ్రామస్తులు పాఠశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు.అయ్యంరెడ్డిపల్లె నుండి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీరంగరాజపురం పాఠశాలకు విద్యార్థులు వెళ్ళాలంటే దారిపొడవున వాగులు ఉన్నాయని,వర్షాకాలంలో ఆ దారిలో ప్రయాణించడం కష్టసాధ్యమిని ఈ క్రమంలో శ్రీరంగరాజపురం పాఠశాలకు విద్యార్థులను పంపలేమని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి,జిల్లా కలెక్టర్‌లు ఈ విషయాన్ని పరిశీలించి పాఠశాల విలీనం రద్దుచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

## యువత పోరులో వైఎస్ఆర్సిపి నాయకులు

సదుం, జూన్ 23, ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి , జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ మంత్రి డా.పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల ఆదేశాల మేరకు విద్యార్థులకు, నిరుద్యోగులకు జరిగిన యువత పోరులో సోమవారం సదుం, చౌడేపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాయలసీమ కోఆర్డినేటర్ హేమంత్ కుమార్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి చంగా రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, చిత్తూరు జిల్లా స్పోక్స్ పర్సన్ రాజశేఖర్ రెడ్డి, ఐటీ విభాగం అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, యువజన విభాగం నాయకులు బావాజీ, నాగేంద్ర, మల్లికార్జున, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 38 వినతులు

### అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్, జూన్ 23, ప్రభాతవార్త



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 38 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 11 మంది తమ సమస్యలు తెలుపగా, 27 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఎన్.జీ.ఓ. కాలని వద్ద భవనం నిర్మిస్తున్నారని గ్రీన్ మ్యాట్ వేయకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయి పరిష్కరించాలని, యు.డి.ఎస్. ఓవర్ ఫ్లో అరికట్టాలని, డి.ఆర్.మహల్ వద్ద త్రాగునీరు, మురుగు నీరు కలుషితం అవుతున్నాయి పరిష్కరించాలని, తన అనుమతి లేకుండా నా పన్నులో పేరును తన కొడుకు మార్చుకున్నాడు పరిష్కరించాలని, ఇంటి పన్ను మార్చాలని, దోబీ ఘాట్ నందు మౌలిక వసతులు కల్పించాలని, దోమలు అరికట్టాలని తదితర సమస్యలను కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



కుప్పంరూరల్, జూన్ 23 ప్రభాతవార్త

అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు నాయకురాలు ప్రమీళ అధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జన నాయకుడు పోర్టల్, కుప్పం ఎంపిడిఒ విజయదత్, కడ, ఐసిడిఎస్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలంతా పేద కుటుంబాలకు చెందిన వారమన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు తాము అనేక సేవలు అందిస్తున్నామన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు రావడం లేదని పేర్కొన్నారు. 12వేల లోపు ఆదాయం ఉన్న వారికి సంక్షేమ పథకాలు, తల్లికివందనం పథకాలు అమలుకు ప్రభుత్వం నిర్ణయించి ఒదన్నారు. అయితే తమను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. రేషన్‌కార్డులు సైతం అందడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయడంతో పాటు తమకు సంక్షేమ పథకాలు అమలు, వేతనాలు పెంచాలని కోరారు.

## నూతన రోడ్డు నిర్మాణంకు భూమిపూజ

శాంతిపురం, జూన్ 23 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కదిరి ఓబనపల్లి నుంచి బీర్నకుప్పం మీదుగా తిమ్మరాజుపల్లి వరకు 30లక్షల వ్యయంతో నూతన తారు రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథనాయుడు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. 1.4కి.మీ. మేర నూతనంగా రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో నేతలు ఉదయ్‌కుమార్, జనార్ధనరెడ్డి, చంద్ర, సింగిరి శ్రీనివాసులు, కడ సభ్యురాలు సుగుణమ్మ, పెద్దన్న, బీరేష్, రమేష్, నాగరాజు, మంజునాథ్, రమేష్ పాల్గొన్నారు.

## పాఠశాల కొనసాగింపుకై ఎంఇఒ కార్యాలయం వద్ద ధర్నా



శాంతిపురం, జూన్ 23 ప్రభాతవార్త

మండలంలోని చెంగుబళ్ల పంచాయతీ శివకురుబూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని సోమవారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. తమ గ్రామంలో ఉన్న పాఠశాలను ఐదో తరగతి దాకా కొనసాగించాలన్నారు. ప్రస్తుతం తమ పాఠశాలను శెట్టిబళ్ల పాఠశాలలో విలీనం చేయడంతో ఇరవై మంది విద్యార్థులు రోజూ అక్కడకు వెళ్లి రావాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై స్పందించిన సిబ్బంది విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## విద్యార్థులకు విద్యార్థిమిత్ర కిట్ల పంపిణీ

రామకుప్పం, జూన్ 23 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ పాఠశాల, ఆవులకుప్పం పాఠశాలల్లో సోమవారం విద్యార్థులకు దేశం నేతలు విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశారు. మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టారన్నారు. విద్యాసంవత్సరం ఆరంభంలోనే విద్యార్థులకు కిట్లు అందించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ నారాయణ, నేతలు రాజసింహ, ఆంజనేయప్ప, ఆనంద్, జనార్ధనరెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ మంజునాథ్, వెంకటాచలం, నాగరాజు, భాస్కర్, బాలాజీ, మురుగేష్, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

## తోతాపురికు రూ.15 గిట్టుబాటు ఇవ్వాలి

### - బిసివై డిమాండ్



పుంగనూరు, జూన్ 23, ప్రభాతవార్త జిల్లాలో తోతాపురి మామిడికు కిలో రూ. 15 రూపాయల గిట్టుబాటు ధర కల్పించాలని భారతీయ చైతన్య యువజన పార్టీ జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరికు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా విజ్ఞప్తి చేసింది. పూర్తి వర్షాధారప్రాంతమై ఎటువంటి జీవ నదులు లేని పడమటి ప్రాంతాలు, వర్షాధార నది ప్రాంతాలు ఉన్న తూర్పు మండలాలు చిత్తూరు జిల్లాను ఏడాదికా ఏడాది అన్ని పంటలను అతివృష్టి అనావృష్టిలతో కునారిల్లేలా చేస్తుందని, ఇప్పుడు అత్యధికంగా పండిన మామిడి పంటలతో రైతులు దారుణంగా నష్టపోతున్నారని, ఈ విపత్కర పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలని వారు ఆమెను కోరారు. ఈ మేరకు భారతీయ చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ప్రభుత్వానికి రాసిన లేఖను వారు సమర్పించారు. తోతాపురి మామిడి కిలో రూ. 15 చెల్లించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని మామిడికాయల మండిన వద్ద కమిషన్ ఏజెంట్లు రైతులకు కిలో మూడు రూపాయలు కూడా ఇవ్వకుండా దారుణ నష్టాలకు గురి చేస్తున్న విషయాన్ని వెంటనే అదుపు చేయాలని లేఖలో డిమాండ్ చేశారు. అంతకుముందు వారు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన తెలియజేస్తూ జిల్లా మామిడి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీవై పార్టీ ప్రధాన సలహాదారుడు చనకంటి సాంబమూర్తి, న్యాయ సలహాదారుడు పూల ప్రేమ కుమార్, జిల్లా నాయకులుపాల రమేష్ యాదవ్ చామంతి వెంకటేష్ ఓం ప్రకాష్,గిరి లతోపాటు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు పలువురు పరామర్శ

విజయపురం, జూన్ 23 ప్రభాతవార్త:



మండలంలోని పన్నూరు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో గల ఒకప్రైవేటు పాఠశాల, వసతి గృహంలోని 62 మంది విద్యార్థులు ఆదివారం అస్వస్థతకు గురై నగరి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, పీడీ వెంకటేశ్వరి, విజయపురం ఎంఈవో శ్యామలదేవి, ఆర్డీవో భవానిశంకరి, సీడీపీవో ప్రియదర్శిని, ఎంపీడీవో రాజేంద్ర, డిప్యూటీ తహసీల్దార్ అశోక్, వీఆర్వో మేఘనాథం, ఎంఈవో- హరి ప్రసాద్‌వర్మ, పాఠశాల యాజమాన్యం ప్రతినిధి ప్రేమ్‌కుమార్ పరామర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఈవో వరలక్ష్మి, పీడీ వెంకటేశ్వరిలు విద్యార్థులు చదువుకుంటున్న పన్నూరులోని ప్రైవేటు పాఠశాలను సందర్శించి పరిస్థితులను స్వయంగా చూశారు.

## పులిచెర్ల మండలం వైసిపి ప్రధాన కార్యదర్శిగా దామోదర్ రెడ్డి

పులిచెర్ల, జూన్ 23, ప్రభాతవార్త

పులిచెర్ల మండలం వైసిపి ప్రధాన కార్యదర్శిగా అరవ దామోదర్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు వైసిపి కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని. తనను నియమించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 33 ఫిర్యాదులు

చిత్తూరు, జూన్ 23 ప్రభాతవార్త:



ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పాత పోలీసు కార్యాలయంలోని జిల్లా ఏఆర్ కార్యాలయంలో సోమవారం ఆపరేషన్స్ అడిషనల్ ఎస్పీ రాజశేఖర్‌బాబు, పలమనేరు డిఎస్పీ డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి 33 సమస్యలు అందాయి. ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఆపరేషన్స్ ఎఎస్పీ రాజశేఖర్‌బాబు సమస్యలపై అందిన అర్జీలను సత్వరం పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ తగాదాలకు సంబంధించి 7, వేధింపులు 3, ఇంటి తగాదాలు 4, భూతగాదాలు 12, డబ్బు తగాదాలు 5, దారి సమస్యలు 2 అందాయి.

## పాఠశాల ఆవరణలో మురికి కాలువ

### - స్పందించిన కమీషనరు

చిత్తూరురూరల్, జూన్ 23 ప్రభాతవార్త:



చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సబ్ రిజిస్టర్ కార్యాలయం పక్కన వున్న బాపుబాలభవన్ ప్రాధమిక పాఠశాల ఆవరణలో మురికి కాలువ ప్రవహిస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని సోమవారం మున్సిపల్ కమీషనర్‌కు హ్యూమన్‌రైట్స్ ప్రొటెక్షన్ సెల్ జిల్లా కమిటీ వినతి చేసారు. వెంటనే కమీషనరు సంబంధిత ఇంజనీరింగ్ విభాగపు అధికారులకు వెంటనే మురికికాలువపై స్లాబ్ అమర్చి, మరమ్మత్తులు చేయాలని ఆదేశాలను జారీ చేసారు. సమస్యపై వెంటనే స్పందించిన కమీషనర్‌కు కమిటీసభ్యులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి రమేష్‌బాబు, జిల్లా కార్యదర్శి రాజారమేష్, జిల్లా సలహాదారులు నరసింహులు, బ్లాక్‌లెవల్ ఉపాధ్యక్షులు కిషోర్, కమిటీ సభ్యులు దేవరాజులు, గోపి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సవితను కలిసిన షణ్ముగం

చిత్తూరు, జూన్ 23 ప్రభాతవార్త:

జాతీయ బిసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జీ, మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ షణ్ముగం సోమవారం అమరావతిలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితను మర్యాద పూర్వకంగా కలిసి తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా షణ్ముగం మంత్రి సవితతో మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను సత్వరం ఖర్చు చేయాలని, బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలు లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వసతి గృహాల్లో సిబ్బంది కొరతను తీర్చాలని, ఉద్యోగ నిమామకాలు చేపట్టాలని ఆయన మంత్రి సవితకు విన్నవించారు. ఈ విషయాలపై స్పందించిన మంత్రి సత్వరం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అవుట్ సోర్సింగ్ కార్మికులకు తల్లికి వందనం వర్తింప చేయండి

### -మున్సిపల్ వర్కర్స్ యూనియన్



పలమనేరు,జూన్ 23,ప్రభాతవార్త:

మున్సిపల్ పారిశుద్య అవుట్ సోర్సింగ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం వర్తింప చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోరేపల్లి రామచంద్రయ్య డిమాండ్ చేశారు.స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పథకాన్ని పారిశుద్ధ్య కార్మికులకు వర్తింప చేయాలని,పెరిగిన జనాభాకు అనుగుణంగా అదనపు సిబ్బందిని నియమించాలని,కనీస వేతనం రూ.26 వేలు అందించాలని,పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ డిఎ లను మంజూరు చేయాలని నూతన పిఆర్‌సి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు,పలమనేరు నియోజకవర్గం సిపిఐ కన్వీనర్ చెన్నకేశవులు యూనియన్ నాయకులు శ్రీనివాస్,సుందరయ్య,చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## భోగ శివునికి మాస శివరాత్రి



పుంగనూరు రూరల్, జూన్ 23, ప్రభాతవార్త

పట్టణంలో శ్రీ భోగ నంజుండేశ్వర స్వామి సోమవారం మాస శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలోప్రత్యేక అలంకారంలో శ్రీభోగ నంజుండేశ్వర పర్వదినం సందర్భంగా సోమవారం ప్రత్యేక అలంకారంలో స్వామివారు దర్శనమిచ్చారు. అర్చకులు శివ లింగానికి రుద్రాభిషేకం, బిల్వార్చనలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. తర్వాత ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పరమేశ్వరుని దర్శించుకున్నారు. ఆలయంలో వెలసిన శ్రీ విఘ్ననాధునికి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి, ప్రాకార దేవతలకు పూజలు నిర్వహించి బలి అన్నం నైవేద్యం పెట్టారు. ఈనెల 25న స్కంద షష్టి సందర్భంగా ఆలయంలో శ్రీ వేళాయత దండపాణి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## లయన్స్ క్లబ్ మీడియా చెర్ పర్సన్‌గా సతీష్

పుంగనూరు, జూన్ 23, ప్రభాతవార్త



లైన్స్ క్లబ్ మీడియా ఛైర్మెన్‌గా సతీష్ రాజు నియామకమయ్యారు. కమిటీ అధ్యక్షుల ప్రమాణస్వీకారం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లయన్స్ క్లబ్ సేవలను లయన్ సతీష్ కుమార్ ఎప్పటికప్పుడు ప్రజలకు, పత్రిక, మీడియాకు అందజేస్తున్న పని తీరును గుర్తించి లయన్ డిస్ట్రిక్ట్ అంబాసిడర్ డా. పి.శివ, డైరెక్టర్లు వరదా రెడ్డి, ముత్యాలు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పుంగనూరు నోబెల్ మీడియా చెర్ పర్సన్‌గా సతీష్ రాజు కు భాధ్యతలు అప్పగించారు. సతీష్ రాజు మాట్లాడుతూ నమ్మకంతో భాధ్యతలు అప్పగించిన లయన్స్ డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మరింతగా కృషి చేస్తానని తెలిపారు.

## 10వ రోజుకు చేరిన ఔట్సోర్సింగ్ ఆందోళన

పుంగనూరు రూరల్, జూన్ 23, ప్రభాతవార్త

పట్టణంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల ఆందోళన కొనసాగుతోంది. తమ డిమాండ్లపై చేపట్టిన నిరసన సోమవారం 10వ రోజుకు చేరింది. పురపాలక కార్యాలయం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. సంఘ నాయకుడు శ్రీరాములు ప్రభుత్వం తక్షణం స్పందించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## రైతులపై కపట ప్రేమ హాస్యాస్పదం

### టిడిపి మధు సుధన్ రాయల్

పుంగనూరు, జూన్ 23, ప్రభాతవార్త



గత ప్రభుత్వ పరిపాలనలో పుంగనూరు నియోజకవర్గం లోని నేతిగుట్ల పల్లి, ఆవులపల్లె రిజర్వాయర్‌లో భూములు కోల్పో యిన రైతులకు నష్టపరిహారం కట్టివకుండా ప్రాజెక్టు పనులు చేపట్టి రైతులను అన్యాయం చేసిన పుంగనూరు శాసనస భ్యుడు రైతులు గురించి మాట్లాడడం హాస్యాస్పదమని దేశం నాయకుడు మధుసూదన్ రాయదు అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక శాసనసభ్యులు మామిడి రైతుల నష్ట పరిహారం గురించి మాట్లాడారు. అదే మామిడి రైతులకు తన పల్పి ఫ్యాక్టరీలో అరే ఎందుకు పెంచి ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రకటించిన 8రూ.ధరతో కలిపి మీరు మరో 2రూ.చేర్చి ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. రైతుల భూమిని గత ప్రభుత్వ నాయకులు ల్యాండ్ టైటింగ్ యాక్ట్‌తో లాగేసుకుంటే పంటలు ఎలా వేసుకుంటారని, గత ప్రభుత్వం లో వరి రైతులకు 84,724 మంది ధాన్యం బకాయిలు 16,7447 కోట్ల రూపాయల్లో పెండింగ్ పెడితె మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి విడత వెయ్యి కోట్లు, రెండవ విడతలో 647,47 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. పుంగనూరు లో పెప్పర్ మోషన్ కంపెనీ వస్తుందని, అది ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వల్ల సాధ్యమవుతుందన్నారు. సమావేశంలో కూటమి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి

పాకాల, జూన్ 23 ప్రభాతవార్త : మండలం అటవీశాఖ వారి తెలిపిన సమాచారం ప్రకారం చింతలవంక ఏరియా పుల్లవాండ్లపల్లి ఏరియాలో ఏనుగులు సంచరిస్తున్నాయని యానాది శేషాపురం, వల్లివేడు, పదిపట్ల బయలు, కొండకిందపల్లి, నడింపల్లి, పెరుమాలగుడిపల్లి, పేరసానిపల్లి ఏరియాలో పొలాలందు రాత్రిపూట రైతులు ఎవ్వరు బస చేయకూడదని మరియు కొమ్మిరెడ్డి పల్లె క్రాస్‌రోడ్ నుండి కొత్తపేట వెళ్లే రోడ్డు నందు రాత్రి సమయంలో వాహనములలో తిరగరాదని అటవీశాఖ వారు హెచ్చరిక జారీ చేశారు. ఏనుగులు సమాచారం తెలిసిన వెంటనే 8309255631 కు సమాచారం ఇవ్వలని తెలిపారు.

## మత్తు జోలికి వెళ్లొద్దు!



చంద్రగిరి, జూన్ 23 ప్రభాతవార్త : విద్యార్థులు మత్తు పదార్ధాల జోలికి వెళ్ళవద్దని ఎక్సైజ్ ఎస్ఐ ఎం.సుధాకర్ రావు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం (జూన్ 26)ను పురస్కరించుకుని జిల్లా ప్రిహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు సోమవారం చంద్రగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులకు మత్తుపదార్ధాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్ ఆర్.చిరంజీవి, కె.జానకిరామయ్య, సిబ్బంది ఏ.సురేంద్రబాబు,శోభన,బోసు,కానిస్టేబుల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి!



విజయపురం, జూన్ 23 ప్రభాతవార్త: విజయపురం మండలంలోని ఆంధ్ర, తమిళనాడు సరిహద్దులో పాతార్కాడు సమీపంలో బుగ్గ ఇళ్ళత్తూరు రోడ్డుపై అనుమానాస్పద స్థితిలో వ్యక్తి వెంకటేశులు(55) మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు... ఆంధ్ర సరిహద్దు ప్రాంతం పాతార్కాడు సమీపంలో తమిళనాడుకు చెందిన ఆరుంబాకం ఉంది. ఆరుం బాకంకు చెందిన వ్యక్తి ద్విచక్రవాహనంలో పాతార్కాడు వైపు ప్రయాణిస్తుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి హత్య చేశారా...ప్రమాదవశాత్తు పడిమృతి చెందాడా...తెలియడం లేదని పోలీసుల వర్గాలు చెబుతున్నారు. మృతి చెందిన వ్యక్తి తల, ముఖంపై ఎక్కువగా రక్తగాయాలు, గాట్లు ఉన్నట్లు తెలిపారు. సంఘటనా స్థలాన్ని నగరి డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్, నింద్ర సీఐ భాస్కర్, ఎస్ఐ రంగ, తమిళనాడు పోలీసులు చేరుకుని విచారణ నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## మత్తుమందు ఇచ్చి నగలు అపహరణ

శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో ఓ సచివాలయ ఉద్యోగినికి మత్తుమందు ఇచ్చి నగలు అపహరించుకున్న సంఘటన సంచలనం సృష్టించింది. సచివాలయంలో ఉద్యోగం చేస్తున్న సునీత మరోకరితో కలిసి ఆర్‌టిసి బస్టాండు వైపు నుంచి ఆసుపత్రి వైపు వెళుతుండగా ఆర్‌టిసి బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద సమీపంలో ఓ యువకుడు వచ్చి తనకు ఆకలిగా ఉందంటూ ఆమెతో పాటు కొంత దూరం నడిచినట్లు సునీత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కొంత దూరం వెళ్ళి తరువాత సునీత కు మత్తుమందు ఇవ్వగా ఆమె స్పృహ తప్పినట్లు పోలీసులకు వివరించారు. కొండమిట్టలో ఉండే సునీత మున్సిపల్ సచివాలయంలో పని చేస్తున్నట్లు సమాచారం. అయితే మళ్ళీ వెంట వచ్చిన యువకుడు నీళ్ళు చల్లి అంబేద్కర్ సర్కిల్ వద్ద వదలిపెట్టి వెళ్ళినట్లు చెబుతున్నారు. సునీత పూర్తగా స్పృహలోకి వచ్చిన తరువాత చూసుకోగా తన వద్ద నగలన్ని ఆపహరించినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసారు. వన్‌టౌన్ సిఐ గోపి పర్యవేక్షణలో విచారిస్తున్నట్లు తెలిపారు.

## డిగ్రీ ఫలితాల్లో పాకాల విద్యార్థుల ప్రతిభ



పాకాల, జూన్ 23 ప్రభాతవార్త : పాకాల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు డిగ్రీ పరీక్ష ఫలితాలలో మంచి ప్రతిభ చూపినట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్‌వి రమేష్ కుమార్ తెలిపారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విడుదల చేసిన డిగ్రీ 3వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో బీఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థి టి అంజన ఆర్గానిక్ కెమిస్ట్రీలో 99 మార్కులు, ఫండమెంటల్స్ ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో 99 మార్కులు, ఫిజికల్ కెమిస్ట్రీలో 94 మార్కులు సాధించింది. బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్‌లో ఎస్ జాస్మిన్ అడ్వాన్స్ అకౌంటింగ్ లో 100 మార్కులు, జి అశ్విని 97 మార్కులు, జీ అనుశ్రీ 95 మార్కులు సాధించారు. ఇన్కమ్ టాక్స్‌లో అనుశ్రీ 95 మార్కులు, అశ్విని 94 మార్కులు, విజయ 92 మార్కులు సాధించారు. యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు.

## డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని ఎఓకి వినతి

పాకాల, జూన్ 23 ప్రభాతవార్త : మండలం ఇరంగారి పల్లి పంచాయతీ తలారిపల్లె గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గం అధ్యక్షులు జయదేవ్ పాకాల ఎంపీడిఓ ఆఫీస్‌లో ఏవోకి వినతిపత్రం సమర్పించారు. తమ గ్రామంలో సుమారు 200 కుటుంబలు నీవాసం వుంటున్నాయిని, స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పైబడిన ఇక్కడ గ్రామస్తులను కేవలం ఓటు బ్యాంకుగానే పాలకపక్షలు, ప్రతిపక్ష పార్టీలు చుస్తున్నయని అర్జీలలో తెలిపారు. గత ప్రభుత్వ అధికారులు డ్రైనేజీ సమస్య గురించి తెలిపిన పట్టించుకోలేదన్నారు. కనీసం ఇప్పుడున్న అధికారులు, ప్రజాప్రతినిధులలైన డ్రైనేజీ సమస్యలను తీర్చాలని కోరారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్యసించాలి..

రేణిగుంట జూన్ 23 ప్రభాతవార్త : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని రేణిగుంట అర్బన్ సిఐ జయచంద్ర అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ చైతన్యపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మన సంస్కృతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం విద్యా సామాగ్రి వితరణ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, మనో శాస్త్ర హాస్పిటల్ అధినేత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాపానాయుడు పేట సర్వీసు రోడ్డు మార్పు

రేణిగుంట జూన్ 23 ప్రభాతవార్త రేణిగుంట(తిరుపతి) అంతర్జాతీయ విమా నాశ్రయ విస్తరణలో భాగంగా రేణిగుంట మండలం మర్రిగుంట వద్ద ప్రస్తుతం ఉన్న సర్వీస్ రోడ్డును మార్పు చేస్తున్నట్లు రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం తెలిపారు. రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయ రన్ వే ను విస్తరిస్తున్న నేపథ్యంలో మర్రిగుంట సమీపంలోని వసుధాలే అవుట్ సంబంధిం చిన కొన్ని ప్లాట్లతోపాటు 40 అడుగుల సర్వీస్ రోడ్డును జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో స్వాధీనం చేసుకుంటున్నట్లు తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. లేఅవుట్ లోని ప్లాట్ లకు నష్టపరిహారం చెల్లిస్తామని అదేవిధంగా పాపానాయుడుపేటకు వెళ్లే సర్వీస్ రోడ్డు కోసం 80 సెంట్ల ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రజల అభ్యర్థన మేరకు రోడ్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## యువతను ముంచిన చంద్రబాబు



వడమాలపేట, జూన్ 23 ప్రభాతవార్త: రాష్ట్రంలోని యువతను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ముంచేశారని మాజీ మంత్రి రోజా విమర్శించారు. వైసీపీ పార్టీ పిలుపు మేరకు యువత పోరులో భాగంగా సోమవారం ఛలో కలెక్టర్ కార్యాలయంకు నాయకులతో కలసి వెళుతూ విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో యువతకు ఉదోనయగాలు, నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రచారం చేస్తే నమ్మి గెలిపించారన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా ఉద్యోగం కాని, నిరుద్యోగ భృతి కాని ఇచ్చిన పాపాన పోలేదన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన సంవత్సరంలోపే లక్షా 50 వేల మందికి శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇలా ఉంటే రోగాలు రావా మరి



సోమల, జూన్ 23 ప్రభాతవార్త : పంచాయతీ కేంద్రమైన పెద్ద ఉప్పరపల్లిలో పారిశుద్ధం అధ్వానంగా తయారైందని ప్రజల ఆరోపిస్తు న్నారు. పలుమార్లు ప్రజలు ఫిర్యాదులు చేసిన పంచాయతీ అధికారులు పట్టించుకోలేదని వారు వాపోతున్నారు. రామాలయం వీధిలోని కాలువ మురికి నీటితో నిండి దుర్గంధం వెలువరిస్తోంది. దోమలకు ఆవాసాలుగా మారడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ప్రజలు వాపోతు న్నారు. పెద్ద ఉప్పరపల్లి సోమల ప్రధాన రహదారి ఇరువైపులా కూడా మురికి నీరు నిండి దుర్గంధాన్ని వెలువరిస్తున్న పంచాయతీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాల్సి ఉంది.

## శ్రీ సాయి సర్జికల్, మెటర్నటీ ఆస్పత్రి సీజ్

### లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించబడు తున్నదని ఫిర్యాదులతో



తిరుపతి హెల్త్, జూన్ 23 ప్రభాతవార్త : తిరుపతి త్యాగరాజ్ నగర్ పాత మెటర్నటీ ఆస్పత్రి రోడ్ నందు శ్రీ సాయి సర్జికల్, మెటర్నటీ ఆస్పత్రి నందు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించబడు తున్నదని ఫిర్యాదులు రావడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆదేశాల మేరకు ఇంఛార్జి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఛత్ర ప్రకాష్‌రెడ్డి, డెమో సెక్షన్ నుంచి బాబు నెహ్రూరెడ్డి, కిరణ్‌కుమార్, డెమో అధికారులు తనిఖీ చేయడం జరిగింది. ఎంక్వయిరీలో కొంత మంది ప్రైవేట్ ప్రాక్టీషనర్స్ ఈ ఆస్పత్రికు చిత్తూరు, తమిళనాడు, ఇతర ప్రాంతాల నుంచి లింగ నిర్ధారణ పరీక్షలకు గర్భిణీ స్త్రీలను రెఫర్ చేస్తున్నారని తెలిసింది. స్కాన్ సెంటర్ నందు డాక్టర్ ఇ. కిరణ్ కుమార్ ఆస్పత్రి ఎమ్‌డి జిల్లా అధికారులు తనిఖీకి రాగా తలుపులు తెరవకుండా లోపల విషయాలను మెస్సెజ్ చేయడానికి ప్రయత్నించడం జరిగింది. ఎంక్వయిరిలో క్లారా అనే ఎటువంటి వైద్య విద్యను అభ్యసించని ప్రైవేట్ ప్రాక్టీషనర్ ఈ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ ఆస్పత్రిలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న క్లారా అనే ప్రైవేట్ ప్రాక్టీషనర్‌తో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఫోన్‌లో మాట్లాడగా కొంత మంది ప్రైవేట్ ప్రాక్టీషనర్లు తనపై ఒత్తిడి చేసి ప్రలోభ పెట్టడం వలన, కుటుంబ అవసరాల కోరకు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు ఒప్పుకున్నది. ఈ ఆస్పత్రిని సీజ్ చేయడం జరిగింది.త్వరలో మిగిలిన ప్రైవేట్ ప్రాక్టీషనర్ల పైన కూడా ఎంక్వయిరీ మొదలవుతుందని జిల్లా అధికారి తెలియజేశారు.

## మా గోడను కూల్చివేసారు...మాకు రక్షణ కల్పించండి



తిరుపతి కార్పొరేషన్, జూన్ 23 ప్రభాతవార్త: మా పూర్వికులకు సంబంధించిన స్థిరాస్తిలో ప్రహరీ గోడ ఏర్పాటు చేసుకుంటే...పక్క భూమిదారులు దౌర్జన్యంగా ప్రహరి గోడను కూల్చివేసారని బాధితురాలు పి.కమల్ బీ వాపోయారు. ఈ మేరకు తనకు జరిగిన అన్యాయాన్ని సోమవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసారు. రామచంద్రాపురం మండలం కందులవారి పల్లిలో స్థిరాస్తికి ప్రహరీ గోడ ఏర్పాటు చేసుకుంటే పక్కభూమికి చెందిన వ్యక్తులు తమ అనుచరులు దశరథరెడ్డి, కమలాకరరెడ్డిలు జెసిబితో ప్రహరీ గోడను తొలగించారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రహరీ గోడ ఏర్పాటు చేసిన భూమిలో దారి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, మా పట్టాభూమిలో దారి ఎందుకు ఇస్తామని ప్రశ్నించడంతో ఈ దారుణానికి ఒడికట్టారన్నారు. ప్రహరీ గోడ ధ్వంసంపై రామచంద్రాపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయటానికి రెండు రోజులు వెళ్ళాగ ఎవరు పట్టించుకోలేదని కన్నీరు పెట్టారు. అందుకే ఎస్పీ కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి రక్షణ కల్పించి, న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కమల్ బీ భర్త పి.సుభాష్ చంద్ర, లక్ష్మణ్, వల్లీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బలిదాన్‌దివస్ వేడుకలు

తిరుపతి(రవాణ),జూన్ 23ప్రభాతవార్త : జనసంఘ్ వ్యవస్థాపకుడు ,బిజెపి మూలకారకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను సోమవారం బిజెపి నాయకులు జరుపుకున్నారు. బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, మల్లారపు రవిప్రసాద్, సుబ్రమణ్యంయాదవ్, చంగల్‌రాయలు, ఏపిఎంరెడ్డి, సురేషస్వామి, కరుణాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి బలిదాన్‌దివస్‌లో ముఖర్జీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. 1951లో జనసంఘ్ పార్టీ స్థాపించిన ప్రాధాన్యతను వివరించారు.

## గ్రామ సర్వేయర్లు పెన్‌డౌన్...
## శాంతియుత నిరసనకు సర్వేయర్లు





తిరుపతిరూరల్, జూన్23 ప్రభాతవార్త: గ్రామ సర్వేయర్లు న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు పెన్‌డౌన్ చేస్తూ...శాంతియుత నిరసన చేస్తున్నట్లు గ్రామ సర్వేయర్లు తెలిపారు. ఈ మేరకు సర్వేయర్లు విధులను బహిస్కరి స్తున్నట్లు తిరుపతి రూరల్ తహశీల్దార్ రామాంజులనాయక్‌కు, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేసారు. గ్రామ సర్వేయర్ల సంఘం అధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ గ్రామ సర్వేయర్లును జనాభా ప్రాతి పదికన కాకుండా రెవెన్యూ విలేజ్ విస్తీర్ణం మేరకు హేతుబద్దీకరణ చేయాలన్నారు. మహిళా సర్వేయర్ల బదిలీ వారి సమ్మతితోనే జరగాలి. రేషనరైజేషన్ ప్రక్రియ సీనియార్టీ ప్రాతిపదిక ప్రకారం జరగాలని, రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. జీవో నెంబర్-5ను క్రమబద్దీకరించి గ్రామ సర్వేయర్లకు సడలింపు ఇవ్వాలి. న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## సుపరిపాలన సభలో తిరుపతి నేతలు




తిరుపతి,జూన్ 23ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై సుపరిపాలన అందుతుండటంతో ఏడాది పాలనతో సోమవారం అమరావతిలో సభ జరిగింది. సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సుపరిపాలన సమావేశంలో డిసిఎం పవన్‌కల్యాణ్, విద్యామంత్రి నారాలోకేశ్ నాయకత్వ ంలో తిరుపతి నేతలు తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, పచ్చదనం,సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్ పాల్గొన్నారు.

## శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ...
## అంతర్జాతీయ ఒలంపిక్ డే



తిరుపతి క్రీడ, జూన్ 23 ప్రభాతవార్త : అంతర్జా తీయ ఒలంపిక్ డే పురస్కరించుకుని తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుంచి మహతి ఆడిటోరియం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఉప విద్యాశాఖ అధికారికే బాలాజీ గారుగౌరవ అతిథులుగా తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్ ప్రత్యేక ఆహ్వానితులుగా డిఎస్‌డిఓఎన్ శశిధర్, ఒలంపిక్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ ఒలంపిక్ ర్యాలీ నందు దాదాపు 1000 మంది క్రీడా సంఘాలు, క్రీడాకారులు కోచులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి సాయికుమార్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, ఫుట్బాల్ సంఘం రెడ్డప్ప, మునయ్య, కరాటే సంఘం, రత్నాకర్, రెజ్లింగ్ కార్యదర్శి ఉదయ్, జన అకాడమీ కిరణ్, బాడీ బిల్డింగ్ సంఘ ప్రతినిధి బద్రి, డీఎస్సీ కోచ్‌లు గోపి, వినోద్, ఇందూజ, ఆది, ప్రేమ్ నాథ్, సాయి సుమతి, హరి పీటీలు, పి.డి లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూ గణాంకశాస్త్ర విభాగంలో సింపోసియా

తిరుపతి విద్య, జూన్ 23 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం గణాంకాల విభాగం జూన్ 23 నుండి 29 వరకు గణాంకాలు,డేటా సైన్స్‌లో స్థిరమైన ఇటీవలి అభివృద్ధి అనే అంశంపై ఒక వారం సింపోజియంను ప్రారంభించింది. తిరుపతిలోని ఐఐటి విజిటింగ్ ప్రొఫెసర్ ఆచార్య వి.వి.రావు ముఖ్యఅతిథిగా హాజరై సెమీకండక్టర్ తయారీలో గణాంకాలు,డేటా సైన్స్ శక్తిపై కీలక ప్రసంగం చేశారు.యస్వీయూ రిజిస్ట్రార్,ప్రోగ్రామ్ కన్వీనర్ ఆచార్య ఎం.భూపతి నాయుడు నేటి కాలంలో డేటా సైన్స్ ఆవశ్యకతను గురించి మాట్లాడారు.ఉపాధి ప్రయోజనం కోసం డేటా సైన్స్‌లో గణాంకాల ప్రాముఖ్యత గురించి ప్రోగ్రామ్ ఛైర్ పర్సన్,సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మావతి వివరించారు. గణాంకాల విభాగం అధిపతి ఆచార్య సరోజమ్మ,ఈ ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,ఆచార్య వెంకటరమణ రెడ్డి, ఆచార్య జయసుబ్బారెడ్డి,ఆచార్య భారతి,ఆచార్య సుగుణమ్మ,రిటైర్డ్ ఆచార్యులు బాలసిద్ధముని, వెంకట రమణయ్య, రాజశేఖర్ రెడ్డి, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## విలీనం స్కూళ్ళను అక్కడే పాఠశాల ప్రారంభించాలని

పుత్తూరు రూరల్, జూన్ 23 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో విలీనం చేసేటువంటి స్కూళ్ళ పిల్లల తల్లిదం డ్రులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ పుత్తూరు మండలంలో ఎగువగూళూరు (దళితవాడ) స్కూలు, గట్టు వడ్డిండ్లు, చంద్రప్పనాయుడు కండ్రిగ స్కూళ్ళను విలీనం చేయడం దారుణమని అన్నారు. అనంతరం తిరుపతి డీఆర్‌వోకి వినతిపత్రం సమర్పించారు. డీఆర్‌వో స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాలిటెక్నికల్ కళాశాలలో అడ్మిషన్లు

సత్యవేడు, జూన్ 23 ప్రభాతవార్త: సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో పాలిటెక్నికల్ కోర్సుల అడ్మిషన్లకు సంబంధించి పాలిసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి ఆధ్వర్యంలో ప్రధాన పరిశీలన అధికారిణి రిజ్వాన్, పరిశీలనాధికారి జోష్న, బీసీసంక్షేమ వసతి గృహాధికారి గంగాధర్ బృందం కౌన్సిలింగ్ చేస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగుతోంది. తొలి సారిగా కౌన్సిలింగ్ కేంద్రాన్ని సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలకు కేటాయించారు.

## యువత పోరుకు విజయపురం వైసీపీ నాయకులు



విజయపురం, జూన్ 23 ప్రభాతవార్త: వైసీపీ పార్టీ తెలుగు మేరకు సోమవారం తిరుపతి కలెక్టరేట్ వద్ద జరిగిన యువత పోరుకు విజయపురం మండలం నుంచి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో పార్టీ నాయకులు గుణశేఖర్‌రెడ్డి, శివరాజు, సతీష్ యాదవ్, పరంధామ యాదవ్, సుబ్బుయాదవ్, సుబ్రహ్మణ్యంరెడ్డి, దేవా, శ్రీరాములు, పాండియన్, పలువురు కార్యకర్తలు ఉన్నారు.

## ఇంటి స్థలాలు మంజూరు చేయాలి



విజయపురం, జూన్ 23 ప్రభాతవార్త: మండలంలోని ఇంటి స్థలాలు లేని పేదలందరికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కోసలనగరం పంచాయతీ కార్యదర్శి ఎం.ఎస్.సురేంద్ర కుమార్‌కు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యతో కలసి పలువురు పాతార్కాడు గ్రామస్తులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా పేదలందరికి మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయిస్తామని ప్రకటించిన మేరకు ప్రస్తుతం విజయపురం మండలంలో పలు గ్రామాల్లోని పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని పలుమార్లు మొరపెట్టుకున్నా సంబంధిత రెవెన్యూ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నగరి ఆర్డీవోతో పాటు విజయపురం తమసీల్దార్ కిరణ్ తదితరులు కచ్చితంగా అర్హులైన వారందరికి ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందే కాని ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు బాలసుబ్రహ్మణ్యం, రాధా, భూదేవి, ఝాన్సీ, కవిత, మధు, మౌనిక, మురుగమ్మ, వీణ, ఈశ్వరి, కళ,రేఖ,ప్రభ,లావణ్య, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి శివయ్య ప్రసాదాలు



శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త : కేంద్ర విమానాయాన శాఖ మంత్రి కింజరపు రామమోహన్ నాయుడుకు సోమవారం శ్రీకాళహస్తి నాయకులు కలసి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. ప్రజా సమస్యలపై ప్రతి నిత్యం జనంతో మమేకమై అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించాలని ద్వితీయ శ్రేణి నాయకులకు సూచించారు. ఆయన్ను కలసిన వారిలో శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి ఛైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, మాజీ కౌన్సిలర్ పార్టీ మీడియా ప్రతినిధి నాగమల్లి దుర్గా ప్రసాద్ వారి అనుచరులున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు సన్మానం



శ్రీకాళహస్తిరూరల్,జూన్ 23 ప్రభాతవార్త : మండలం తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పలువురు విద్యార్థులకు సన్మానిం చారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన మొదటి,ద్వితీయ ర్యాంకుల విద్యార్థులను ప్రోత్సహించుటకు యాదగంటి శోభనాద్రి మెమోరియల్ ట్రస్టు నిర్వాహకులు నగదు, ప్రోత్సహకంగా మెమెంటోలు అందించారు.ఈ కార్యక్రమాల్లో న్యాయవాది దశరథరామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, రవిశంకర్, ఈశ్వరి,జైబున్నిసా మునిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరస్పర ఘర్షణలు...కంపెనీ మేనేజర్‌పై కేసు!

శ్రీకాళహస్తిరూరల్,జూన్ 23 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం వెల్లంపాడువ ద్ద జరిగిన ఓ సంఘటన చిలికి చిలికి గాలి వానగా మారింది. ఫ్యాక్టరీ ఆవరణలో యుద్ద వాతావరణం సృష్టించింది. సోమవారంజరిగిన సంఘటనకు సంబంధిం చిన వివరాలు ఇలా ఉన్నాయి. వెల్లం పాడు వద్ద మెటాలియన్ ప్రైవేటు కంపెనీ నిర్వహించబడుతుంది. ఈ కంపెనికి సంబంధించిన మేనేజర్ జితేంద్ర తన కారులో కార్యాలయానికి వెంకటగిరి నుంచి వెళుతున్నారు. ఎదురుగా వెల్లం పాడు దళితవాడకు చెందిన యువకుడు శివ మోటార్‌సైకిల్‌పై ఎదురుగా వస్తుండగా రెండు వాహనాలు ఢీకొని శివకు గాయమైంది. దాంతో కారులో ఉన్న ఫ్యాక్టరీ మేనేజర్ సారి చెప్పి ఎవరి పాటికి వారు వెళ్ళారు. అయితే శివ గ్రామానికి వెళ్ళి జరిగిన సంఘటనను తండ్రితో వివరించగా జనంతో వారు ఫ్యాక్టరీ వద్దకు వెళ్ళి అక్కడ ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. కంపెనీ మేనేజర్‌పై రచ్చ జరుగుతుందని కార్మికులు ఉద్యోగులు ఘర్షణకు దిగారు. అక్కడ మళ్ళీ శివకు గాయాలయ్యాయి. ఆతన్ని వైద్య సదుపాయం కోసం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నరసింహారావు తెలిపారు.

## 6 నుంచి వీరభద్రస్వామి మహోత్సవాలు



తొట్టంబేడు,జూన్ 23 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో వెలసిన శివాలయాలను దత్తత తీసుకున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి నుంచి 6కిలో మీటర్ల దూరంలోని తొట్టంబేడు మండలం సింగమాల వీరభద్ర స్వామి ఆలయం వెలసింది. ఈ ఆలయం శిధిలావస్థకు చేరుకోగా గ్రామస్థుల సహకారంతో కొత్త ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయంలో జూలై 6న తొలి ఏకాదశి పూశ్రీకఆజలను నిర్వహించుటకు నిర్ణయి ంచారు. ఈ ఉత్సవాలకు నియోజవర్గంలోని అన్ని వర్గాల నాయకులను ఆహ్వాని స్తున్నారు. ఆహ్వాన పత్రికలను సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులును ఆహ్వానించారు. ఆలయ కమిటి సభ్యులు కమలనాథ్, కుమారస్వామి, ఓంకార్,ప్రసాద్,గుర్రప్ప, యువజన సంఘం,గ్రామ పెద్దలు హాజరయ్యారు.

## భూ సమస్యలను పరిష్కరిచండి: సిపిఐ



శ్రీకాళహస్తిరూరల్,జూన్ 23 ప్రభాతవార్త: మండంలోని భూ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ నాయకులు సోమవారం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ జనార్థన్‌రాజుకు వినతి పత్రం అందించారు. శ్రీకాళహస్తి మండలంలోని భూ సమస్యలపై అవగాహన ఉన్న తహశీల్దార్ జాప్యం చేయకుండా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో సి.రాజయ్య, ఎం.సుబ్రమణ్యం, మాసారపు నరసింహారావు,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకం విజయవంతం



చంద్రగిరి, జూన్ 23 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ బదిలీలు అత్యంత సమర్ధవంతంగా పారదర్శకతతో విజయవంతంగా పూర్తి చేసినట్లు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ బదిలీలపై ప్రధానోపాధ్యా యులు జగదీష్, సురేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలో తరచూ చోటుచేసుకుంటున్న సా ంకేతిక సమస్యలపై గత ఏడాది సంక్రాంతి సంబరాలకు నారావారిపల్లికి విచ్చేసిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి చంద్రగిరి ఎంఎల్‌ఏ పులివర్తి నాని చొరవతో తీసుకెళ్ళడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు హరికృష్ణ, రామిరెడ్డి, నాదముని, రూప్‌కుమార్‌రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, టి.పి.నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

### జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు...
## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన పుణ్యమే



చంద్రగిరి, జూన్ 213 ప్రభాతవార్త: జమ్ము కాశ్మీర్‌కు లభించిన ప్రత్యేక హోదా, పరిమిత స్వయం ప్రతిపత్తి ఆర్టికల్ 370 అధికరణ రద్దు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన పుణ్యమే బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని అన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం చంద్రగిరిలో బిజెపి నాయకులు ఘన నివాళుల ర్పించారు. జమ్ము కాశ్మీర్‌కు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టికల్ 370ని వ్యతిరేకించిన ముఖర్జీని జైలుకు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టి.సుబ్రమణ్యం యాదవ్, మునిగంగిరెడ్డి, టి.ఎ.ప్రసాద్, కె.మునిరాజ్, సునీల్ యాదవ్, దీనదయాళ్ నాయుడు, సంగీతం దొరస్వామి, మోహన్‌రాజు, దొరస్వామి నాయుడు, ఇందు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ రథయాత్ర ను జయప్రదం చేయండి

ఇస్కాన్ ప్రచార కేంద్రం నిర్వాహకుడు డాక్టర్ సుఖదేవ్



గూడూరు, జూన్ 23 (ప్రభాతవార్త): నెల్లూరు ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో జూలై 5వ తేదీన గూడూరు పట్టణంలో 11వ జగన్నాథ రథయాత్ర వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ ప్రచార కేంద్రం నిర్వాహకుడు డాక్టర్ సుఖదేవ్ తెలిపారు. సోమవారం గూడూరు పట్టణం సొసైటీ ప్రాంతంలో ఉన్న గూడూరు ఇస్కాన్ ప్రచార కేంద్రం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పూరీలో జగన్నాథ రథయాత్ర నిర్వహించే కార్యక్రమానికి అనుగుణంగా గూడూరు పట్టణంలో గత పది సంవత్సరాల నుండి జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది జూలై 5వ తేదీన గూడూరు పట్టణంలో జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు. ఈ రథయాత్ర నారాయణమ్మ గుడి దగ్గర ప్రారంభమై ఐ.సి.ఎస్ రోడ్డు, కుమ్మర వీధి, రాజా వీధి ,జడ్పీ హై స్కూల్ రోడ్డు, బనికి సాహెబ్ పేట మీదుగా సుందరమహల్ రోడ్డు, టవర్ క్లాక్ మీదుగా డి.ఎస్.ఆర్ కమ్యూనిటీ హాల్ వద్దకు చేరుకుంటుందన్నారు. రథ యాత్రకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని స్థానిక భక్తులు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బలబద్ర గోపాల్ దాస్ ప్రభు, గిరి, లక్ష్మి పి.ఎం.రావు, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## గాలివాన విద్యుత్ స్తంభాలపై కూలిన చెట్లు

వెంకటగిరి, జూన్ 23 ప్రభాతవార్త : గాలి వాన బీభత్సానికి గుంటకట్ట ప్రాంతంలో మూడు పోల్స్ పెద్ద పెద్ద భారీ వృక్షాలు రెండు పడిపోయినందున విద్యుత్ శాఖకు అపార నష్టం జరిగింది. ఆదివారం రాత్రి పెనుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. వర్షానికి విద్యుత్ స్తంభాలు, చెట్లు పడిపోయాయి.వెంకటగిరి సబ్ డివిజన్లోని మూడు మండలాలు చెందిన విద్యుత్ సిబ్బంది, వెంకటగిరి సబ్ డివిజన్ డిఈ ముని రవిచంద్ర మరియు ఏఈలు పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణ చేపట్టారు.

## యువత పోరుకు బయలుదేరిన పేట వైసిపి నాయకులు



నాయుడుపేట, జూన్ 23 ప్రభాతవార్త : నెల్లూరు నగరంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోమవారం నిర్వహించే యువత పోరులో పాల్గొనేందుకు సూళ్ళూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు,వాహనాల్లో నెల్లూరుకు బయలుదేరి వెళ్ళారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి,వైసిపి మండలపార్టీ అధ్యక్షుడు ఓట్టూరు కిషోర్‌యాదవ్, ఈదా రత్నశ్రీ,పాలేటి నాగార్జున తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సిఐ

నాయుడుపేట, జూన్ 23 ప్రభాతవార్త : వాహనదారులు ప్రతిఒక్కరు తప్పనిసరిగా ట్రాపిక్ నిబంధనలు పాటించి వాహనాలను డ్రైవింగ్ చేయాలని నాయుడుపేట సిఐ బాబి తెలియజేశారు. ఆయన సోమవారం సాయంత్ర ం పట్టణంలోని బజారువీధుల్లో పర్యటించి వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిఐ మాట్లడుతూ పట్టణంలో ట్రాపిక్‌ను నియంత్రించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా బజారువీదుల్లో వాహనాలు తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. రికార్డులు సక్రమంగాలేని ఆటోలు,ద్విచక్ర వాహనదారులకు జరిమాన విధించినట్లు నాయుడుపేట సిఐ బాబి తెలియజేశారు.

## స్కూల్ బస్సు క్లీనర్ దుర్మరణం!

సూళ్లూరుపేట, జూన్ 23 ప్రభాతవార్త : పట్టణంలో ఓ ప్రైవేటు స్కూల్లో పనిచేస్తున్న చంద్రయ్య (59) దుర్మరణం పాలయ్యాడు. స్కూల్ బస్సులో క్లీనర్‌గా పనిచేస్తున్న చంద్రయ్య ఉదయం విధులకు హాజరై బస్సులో పిల్లలను ఎక్కిస్తుండగా డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడంతో జారిపడి టైర్ల కింద పడ్డాడు. ప్రథమ చికిత్స అనంతరం నెల్లూరుకు తరలించగా అక్కడ మృతిచెందాడు.

## సూళ్లూరుపేటలో 467వ నేత్రదానం

సూళ్లూరుపేట, జూన్ 23 ప్రభాతవార్త : పట్టణంలోని ఆచార్య భరద్వాజ సేవాసంస్థకు సోమవారం 467వ నేత్రదానం అందింది. కెఆర్‌పాలెంకు చెందిన బాబామణి (83) మృతిచెందింది. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆమె నేత్రాల నుంచి కార్నియాలను సేకరించి చెన్నై శంకర్ నేత్రాలయకు పంపారు. ఇదిలా వుంటే ఆదివారం ఆమె భర్త ఇమ్మనేని సత్యనారాయణ మృతిచెందారు. ఆయన వియోగాన్ని భరించలేక బాబామణి మృతిచెందింది. ఈ విషయం కుటుంబ సభ్యులతో పాటు చుట్టుపక్కల వారిని కలిచివేసింది. సత్యనారాయణ రావు 466వ నేత్రదాత కాగా, బాబామణి 467వ నేత్రదాతగా నిలిచింది.

## వైసీపీ యువత పోరులో చిట్టమూరు నేతలు



చిట్టమూరు, జూన్ 23 ప్రభాతవార్త: వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు యువత పోరు నిరసన కార్యక్రమానికి చిట్టమూరు మండలం నుండి భారీగా తరలి వెళ్లారు. గూడూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్ సూచనల మేరకు మండల వైసీపీ కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్లో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. గూడూరు నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షులు, వాకాటి అశ్విన్ రెడ్డి, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ మాచిరెడ్డి సుధీర్‌రెడ్డి, వైసిపి బాబు, ఎల్లూరు పంచాయతీ యువత పాల్గొని నిరసన తెలిపారు.

## టిడిపి పట్టణ అధ్యక్షుడుగా పులిమి



గూడూరు, జూన్ 23 ప్రభాతవార్త : పార్టీ సంస్థ గత ఎన్నికలలో భాగంగా నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు శివకోటారెడ్డి, విజయబాబులు గూడూరు పట్టణం పరిశీలకులు రాధాకృష్ణ నాయుడులు ముఖ్య అతిధిలుగా పాల్గొని శాసన సభ్యులు పాశిం సునీల్‌కుమార్ సూచనల మేరకు క్యాంప్ కార్యాలయం నందు పట్టణం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎన్నికలను సోమవారం నిర్వహించారు. అదే విధంగా గూడూరు రూరల్ మండలం అధ్యక్షుడిగా కొండూరు వెంకటేశ్వరరాజులను నిర్మించడం జరిగింది. ప్రధాన కార్యదర్శులుగా నిమ్మకాయల నరసింహులు ముమ్మడి అమరేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణం అధ్యక్షులుగా పులిమి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా నిమ్మకాయల నరసింహులు ఉమ్మడి అమరేంద్రతోపాటు మట్టం శ్రావణి రెడ్డి శ్రీనివాసరెడ్డి సేలం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లకూరులో బలిదాన దివాస్ కార్యక్రమం

పెళ్లకూరు జూన్ 23 ప్రభాతవార్త : మండలంలోని తాల్వాయిపాడు గ్రామంలో బిజెపి నాయకులు ఎద్దుల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజకీయాలుకు స్వార్థపు రాజకీయాలుకు స్వస్తి చెప్పిన శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదానం సందర్భంగా బలిదాన దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్క గారి పేట పాలచ్చూరు పెన్నేపల్లి గ్రామాలకు చెందిన భాజపా నాయకులు మరియు పెళ్లకూరు మండల భాజపా అధ్యక్షుడు కలిచేటి నరసింహులు పాల్గొనడం జరిగింది.

## పెళ్లకూరులో పెట్రేగిపోతున్న ఇసుక మాఫియా!

పెళ్లకూరు, జూన్ 23 ప్రభాతవార్త: మండలంలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇప్పటి ప్రభుత్వం గృహ నిర్మాణ అవసరాల కోసం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెడితే దీన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమార్కులు రాత్రి పగలు తేడా లేకుండా నిర్భయంగా ఇసుకను అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు. ప్రభుత్వము స్టే విధించిన రీచ్ లో కూడా ఎలాంటి భయము లేకుండా విచ్చలవిడిగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాలను ఉక్కు పాదంతో అణచివేచి అక్రమార్కులను శిక్షించాలని చెబుతున్న ఎవరు పట్టించుకోవడం లేదు కొందరు రైతులైతే ఈ స్వర్ణముఖీ నదిలో ఈ విధంగా ఇసుకను తవ్వడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి మేము వేసుకున్న బోర్ పాయింట్లు గుండా నీరు రాదేమోనని భయపడుతున్నారు ఏదేమైనా ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ అక్రమ ఇసుక రవాణా అడ్డుకట్టు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## డివి సత్రం గ్రీవెన్స్ డేకు పలు అర్జీలు వెల్లువ

దొరవారిసత్రం,జూన్ 23 ప్రభాతవార్త: మండలం సోమవారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డే పలు అర్జీలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా రెవిన్యూ సమస్యలపై జోరుగా ఫిర్యాదులు వచ్చాయి. అయితే అన్ని శాఖ అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని అధికారులు తహశీల్దార్ శైలు కుమారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవర్ధన్ హౌసింగ్ ఏఈ మోహన్ ఏవో జ్యోతిర్మాయ్ వీఆర్వోలు పాల్గొన్నారు.

## అభివృద్ధి - సంక్షేమమే ఎజెండాగా చంద్రబాబు పాలన



పుత్తూరు, జూన్ 23 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో అభివృద్ధి - సంక్షేమమే ఎజెండాగా రాష్ట్రంగా సుపరిపాలన జరుగుతోందని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. గత ఏడాదిలో జరిగిన ప్రభుత్వ పాలనపై విజయవాడలో సోమవారం జరిగిన సుపరిపాలన-తొలి అడుగు సమీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు పథకాలు అమలయ్యా యని, త్వరలోనే మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, నెలకు రూ. 1500 వంటి సంక్షేమ పథకాలు కూడా అమలు చేసే దిశంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. గత వైసిపి పాలనలో జె టాక్స్ కట్టలేక రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వెనకంజ వేసిన పలువురు పారిశ్రామికవేత్తలు కూటమి పాలనలో లభిస్తున్న ప్రోత్సాహకాలతో ముందుకు వస్తున్నారన్నారు. ఈ మేరకు ఇప్పటికే విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి శ్రీసిటీ తదితర ప్రాంతాల్లో నూతన పరిశ్రమల స్థాపన జరిగిందని వివరించారు. ముఖ్యంగా విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థుల సంక్షేమమే పరమావధిగా విప్లవాత్మక మార్పులు చేశారని తెలిపారు. అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్లలా భావించి చంద్రబాబు నాయుడు ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ గంజి మాధవయ్య, వన్నెకుల క్షత్రియ రాష్ట్ర డైరక్టర్ సిహెచ్.షణ్ముగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం

తిరుపతి కార్పొరేషన్, జూన్ 23 ప్రభాతవార్త : జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ప్రజల నుండి జిల్లా అదనపు ఎస్పీలు వెంకట్రావు ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ జె. వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలను సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చన్నారు.

## అలిమిలి అరుంధతి వాడలో పాఠశాలలో ఉంచండి

బాలాయపల్లి, జూన్ 23 ప్రభాతవార్త : మండలం అలిమిలి గ్రామ అరుంధతివాడ ప్రభుత్వ పాఠశాల నుండి 3,4,5 తరగతి విద్యార్థులను మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రభుత్వ విధానం విలీనం చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యార్థులను ఆరు కిలోమీటర్ల దూరంలో మన్నూరు గ్రామ పాఠశాలకు పంపుతున్నారు. మన్నూరు గ్రామానికి వెళ్లే ఆరు కిలోమీటర్ల మార్గంలో అడవి ఫారెస్ట్ ప్రాంతం లో అడవి పందులు యాక్సిడెంట్స్ జోన్ వలన ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోయారు. వర్షాకాలంలోనూ అలిమిలి నుండి మన్నూరు పోయే మార్గంలో పోలేని పరిస్థితి. పై కారణాల వల్ల విద్యార్థులను తల్లిదండ్రులు, గ్రామస్తులు పిల్లల్ని పంపించాలంటే భయపడుతున్నారు. పంచాయతీ వారీగా 95 మంది విద్యార్థులు ఉన్నారు అలిమిలి ఎస్టీ కాలనీ స్కూలు యందు 25 మంది విద్యార్థులు కలిగి ఉన్నారు. గ్రామస్తులు, విద్యా కమిటీ చైర్మన్ ఇరువూరు సురేష్ తిరుపతి జిల్లాకలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ కి,జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు.

## 25న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

బాలాయపల్లి, జూన్ 23 ప్రభాతవార్త: ఈ నెల 25న ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని వెలుగు సమావేశ మందిరం నందు ఎంపిపి గూడూరు భాస్కర రెడ్డి అధ్యక్షతన మండల సర్వ సర్వ సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ కె.శ్రీనివాసులు తెలిపారు. సర్పంచులు, మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా సదరు సమావేశంనకు హాజరు కావాలని కోరారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన గద్దల



వెంకటగిరి, జూన్ 23 ప్రభాతవార్త: ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ కలిసిన ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునెయ్య విజయవాడ పట్టణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల కమిషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గద్దల మునెయ్య ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్‌తో షెడ్యూల్ కులాల సాంఘిక,ఆర్థిక, అభివృద్ధి విషయాలపైన చర్చించారు. ఆయన వెంట ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యకర్తలు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ విజ్ఞప్తి

వెంకటగిరి, జూన్ 23 ప్రభాతవార్త : మున్సిపల్ 14 వ వార్డు కౌన్సిలర్ వెంకటగిరి నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య వెంకటగిరి మున్సిపాలిటి సుదర్శన్ నగర్ సచివాలయంలో 8 సోమవారం ప్రజా విజ్ఞప్తుల రోజు జరగడం జరిగినది. అర్జీలు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది. మున్సిపల్ కమిషనర్ పరిశీలించి తగిన పరిష్కారాలు చూపాలన్నారు.

## ఆయుర్వేద వైద్యుడు బదిలీ



చిల్లకూరు,జూన్ 23 ప్రభాతవార్త : మండలంలోని మోమిడి గ్రామంలో ఉన్న గవర్నమెంట్ ఆయుర్వేద వైద్యాశాల నందు పని చేయుచున్న వైద్యాధికారి కలపాటి శేఖర్ సాధారణ బదిలీలో భాగంగా ఓజిలు మండలం కురుగొండ ఆయుర్వేద వైద్యాశాల కురుగొండకు బదిలీ అయ్యారు. ఐదు సంవత్సరాల 11 నెలల పాటు ఎంతోమంది రోగులకు వైద్య సేవలు అందించడం జరిగింది ఆయన స్థానంలో తోటపల్లి గూడూరులో పనిచేస్తున్న డా.రాజ్యలక్ష్మి మోమిడి ఆయుర్వేద హాస్పిటల్‌కి బదిలీ కార్యక్రమంలో జిందాల్ పవర్ ప్లాంట్ వాళ్ళు, టీచర్స్, గ్రామ సచివాలయ ఉద్యోగులు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేఘనూరు, వెంకటకృష్ణయ్య, ఎస్కే జిల్లాని బాషా, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఆయుర్వేద వైద్యులు శేఖర్



ఓజిలి, జూన్ 23 ప్రభాతవార్త: మండలంలోని కురగొండ గ్రామంలో ఏర్పాటై ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద ఆయుష్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులుగా కాలపాటి శేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు విషయాలు చర్చించారు. రోగులకి అందుబాటులో ఉంటూ సేవ చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.

## సాధికారతతో సుపరిపాలన సాధ్యం : డిఎల్‌డివో



గూడూరు, జూన్ 23 ప్రభాతవార్త: సాధికారతతో సుపరిపాలన సాధ్యమని గూడూరు డిఎల్డివో వాణి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో ఎనిమిది మండలాలకు సంబంధించిన మహిళ సర్పంచులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక స్వపరిపాలనలో మహిళా సాధికారిత గ్రామీణాభివృద్ధి దిశగా మార్పు పై మూడు రోజులు పాటు మహిళా సర్పంచ్‌లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపీడీవో మధుసూదనరావు, డిప్యూటీ ఎంపీడీవో మోహన్, ఏంఓ.టి, ఎంపిడిఓ బ్రహ్మయ్య, ఆర్‌పిలు, గూడూరు, మనుబోలు, బాలయపల్లి, డక్కిలి, కోట, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి మండలాల మహిళా సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మా పాఠశాలను విలీనం చేయవద్దంటూ ఆందోళన

కోట, జూన్ 23 ప్రభాతవార్త : మండలం ఉత్తమనెల్లూరు పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో 3, 4, 5 తరగతులను ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న గమండ్లపాలెం ప్రభుత్వ పాఠశాలలలో విలీనం చేయవద్దంటూ ఆ గ్రామ సర్పంచ్ దువ్వూరు శ్రీలక్ష్మి, గ్రామస్థులు సోమవారం ఎంపిడిఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అంతకుముందు ఎంపిడిఓ దిలీప్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని ఎంపిడిఓ దిలీప్‌కుమార్ చెప్పారు.

## కోటలో శ్యాంప్రసాద్ ముఖర్జి వర్ధంతి



కోట, జూన్ 23 ప్రభాతవార్త : కోటలోని బిజెపి కార్యాలయంలో సోమవారం జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. శ్యాంప్రసాద్ ముఖర్జి దేశ సమైక్యతకు, సమగ్రతను పాటుపడిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పులి సురేష్, మాజీ అధ్యక్షుడు సారంగం రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అంబరిష్, మండల కార్యవర్గ సభ్యులు ఎల్.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరి మంగమ్మ, మస్తానమ్మ, సీనియర్ నాయకులు శరత్‌చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 26 నుంచి వృద్ధులు రేషన్ పంపిణీ

కోట, జూన్ 23 ప్రభాతవార్త: దివ్యాంగులు, వృద్ధులకు కూటమి ప్రభుత్వం మరో తీపికబురు చెప్పింది. జూలై నెలకు సంబంధించి కాస్త ముందుగానే వారికి బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులను అందించనున్నారు. ఈ నెల 26 నుంచి ఐదురోజుల పాటు వారి ఇళ్లకు వెళ్లి డీలర్లు సరుకులు అందజేస్తారని తహశీల్దార్ కె.జయజయరావు చెప్పారు. మిగిలిన కార్డుదారులు యధావిధిగా చౌకధరల దుకాణాల్లో జూలై 1 నుంచి 15వ తేదీ వరకు సరుకులు తెచ్చుకోవచ్చని తెలిపారు.

## ఇటు హారతులు...అటు నిరసనలు

శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త : పుణ్యక్షేత్రంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి పర్యటనలో కొందరు మహిళలు హారతులిచ్చి స్వాగతించగా, మరి కొందరు పార్టీలో సమన్వయం లేదని సీనియర్లకు గుర్తింపు లేదని తాము పార్టీ కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు బహిరంగంగా మీడియాతో మాట్లాడారు. సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డి తిరుపతి జిల్లాలోని నగరి,సత్యవేడు,శ్రీకాళహస్తి కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె శ్రీకాళహస్తికి రాగా ఎపిసీడ్స్ కూడలి వద్ద ఆమెకు మహిళలు హారతులిచ్చి మనుషుల్లో దేవుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి తనయ అంటూ స్వాగతించారు. ఆమె వైయస్ ఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

**మహిళల బహిష్కరణ:**

శ్రీకాళహస్తిలో పార్టీ సమావేశానికి సత్యవేడు నియోజకవర్గం నుంచి మహిళలు తరలి వచ్చారు. అయితే ఇక్కడ సమావేశం నిర్వహణను చూసిన వారు తాము సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు సమాచారం.



మాట్లాడుతున్న నాగలాపురం మాజీ సర్పంచ్

నాగలాపురం మాజీ సర్పంచ్ సింధూజా వారి సహచరులు మీడియాతో మాట్లాడుతూ 60 ఏళ్ళ సుధీర్ఘ చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీలో నేటికి సమన్వయం లోపించిందన్నారు. మాజీ మంత్రులకు గుర్తింపు లేదని, సీనియర్లను గురించి పట్టించుకోలేదన్నారు. ఇలాంటి సమయంలో ఇక్కడ సమావేశానికి వచ్చిన నాయకురాలు ఇక్కడి పరిస్థితిని తెలుసుకొని అందరిని సమన్వయం చేయాలి. సీనియర్ల సేవలు పార్టీకి ఎంతో అవసరం అన్నారు. పార్టీ అధ్యక్షురాలికి ఏవీ తెలియనియ్యకుండా దాచి పెట్టారన్నారు. సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతామోహన్ ఓ సామాన్య కార్యకర్తలా జనంలో కూర్చొని ఉంటే మహిళలు జీర్ణించుకోలేక పోయారు. నగరికి చెందిన సీనియర్ నాయకుడు మంత్రిగా ఉన్నారు ఆయనను కనుమరుగు చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇలా అయితే పార్టీ మనుగడ ఎలా సాగుతుందని ప్రశ్నించారు.ఇప్పటికైనా పార్టీలోని అంతర్గత విభేదాలను సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు వివరించారు.

## జులై 5న జాతీయ లోక్ అదాలత్

చిత్తూరు, జూన్ 23 ప్రభాతవార్త: జులై 5వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని సుదీర్ఘకాలంగా పరిష్కారం కాని కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి భారతి కోరారు. లోక్ అదాలత్ నిర్వహణపై సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భారతి తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జులై 5వ తేదీ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న సివిల్, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్, ఇతర కేసులు లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవచ్చునన్నారు. లోక్ అదాలత్‌లో సమస్యలను పరిష్కరించకుంటే సమస్య పూర్తి కావడంతో పాటు అప్పీల్ చేసుకునే అవకాశం సైతం వుండదన్నారు. జులై 5వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో కక్షిదారులు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## కూల్ బీచ్ మామిడి పరిశ్రమలో అవినీతి బట్టబయలు

పూతలపట్టు, జూన్ 23 ప్రభాతవార : పూతలపట్టు మండలం పి.కొత్తకోట కూల్ బీచ్ మామిడి పరిశ్రమ నందు అవినీతి బయటపడినది. ఆ కంపెనీ యాజమాన్యం స్థానిక రైతుల నుంచి మామిడి కాయలును కొనుగోలు చేయకుండా బయటి మామిడి పరిశ్రమ వాళ్లతో కలిసి సిండికేట్ రాజకీయాలను ప్రదర్శిస్తూ మామిడికాయల తూకలలో అవతవకలు చోటు చేసుకున్నది. స్థానిక రైతులకు తీసుకుని వచ్చే మామిడికాయల బరువులలో 1000 కేజీలకు 100 కేజీలు తక్కువ చూపెట్టడం అసలే గిట్టుబాటు ధర లేక రైతన్నల గోడు వర్ణాతీతముగా ఉన్నది దీనికి తోడు ఈ ప్రైవేటు యాజమాన్యాలు సిండికేట్గా ఏర్పడి కూల్ బీచ్ కంపెనీలో రైతులను నిట్టనిలువుగా ముంచేసే ప్రయత్నాలు చేయడం చాలా దరుణమని ఆ కంపెనీ నుంచి బయటకు వెళ్లే మామిడికాయలను పక్కనే ఉన్న తేజస్ డైరీ వేయింగ్ బ్రిడ్జిపై తూకలు వేయడం తమకు వచ్చే మామిడికాయలను తమ కంపెనీ వేయింగ్ బ్రిడ్జి పై తూనికలు వేయడంతో ఈ అవినీతి రహస్యం బయటకు వచ్చినదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా ప్రభుత్వం వారు పట్టించుకోని ఇలాంటి అవకతవకలు జరగకుండా రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ఆవశ్యకత ప్రభుత్వంపై ఉందని రైతన్నలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఇలా రైతులను మోసం చేసే కంపెనీలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## కొండపై "కియోస్క్" లడ్డూలు !

### చేతిలో డబ్బులు లేకున్నా యుపిఐతో ప్రసాదం తీసుకునే అవకాశం




తిరుమల,జూన్ 23(ప్రభాతవార్తప్రతినిధి: ఇప్పటివరకు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులు తమకు ఎన్ని లడ్డూలు కావాలంటే అంత నగదు కౌంటర్లలో చెల్లించి లడ్డూ లు అందుకునేవారు. దీనివల్ల కొంతవరకు భక్తులు క్యూలైన్లలో నిలబడి నిరీక్షణతోబాటు చేతిలో డబ్బులు లేకుంటే లడ్డూలు తీసుకునే పరిస్థితి లేదు. ఇప్పుడు ఇలాంటి సమస్యలు ఏవీ లేకుండా భక్తులు తమ చేతిలో మొబైల్‌ఫోన్‌నుండే యుపిఐ విధానంలో కియోస్క్ యంత్రంతో లడ్డూలకు డబ్బులు చెల్లించి రశీదు పొంది కౌంటర్ల నుండి లడ్డూలు తీసుకునే వెసలుబాటు కలిగింది. ప్రసాదాన్ని భక్తులు ఇకనుండి సులభంగా అందుకునేందుకు వీలుగా టిటిడి అధికారులు "కియోస్క్" యంత్రాలను అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఈ యంత్రాలను లడ్డూ వితరణశాలలో మొదట్లోనే ఏర్పాటుచేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఐదు కియోస్క్‌యంత్రాలను ప్రయోగాత్మకంగా ఉంచారు. ఆధార్‌కార్డుతో 2 లడ్డూలు, దర్శన టిక్కెట్‌ఉంటే 6వరకు లడ్డూలు అందుకునే సదుపాయం కలిగింది.

## అట్టహాసంగా వ్యవసాయ కళాశాల వార్షికోత్సవం



తిరుపతి విద్య, జూన్ 23 ప్రభాతవార్త: భారతదేశ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు అనుగుణంగా జాతీయ విద్యా విధానం 2020 అనుసరించి భారత వ్యవసాయ పరిశోధన మండలి ప్రవేశపెట్టిన సిలబస్ ఆధారంగా వ్యవసాయ విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని పెంపొందించే విధంగా, విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే విధంగా విద్యాబోధన జరుగుతోందని తద్వారా వ్యవసాయ రంగానికి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు తగ్గట్టుగా విద్యాబోధన జరుగుతోందని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవి రమణ తెలిపారు. శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల 64 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ ఈ కళాశాల వ్యవసాయ రంగానికి కావలసినటువంటి మానవ వనరులను అందించడంలో కీలక పాత్ర వహించిందని ఈ కళాశాల ద్వారా ఇప్పటివరకు 5144 బిఎస్సి అగ్రి విద్యార్థులు 1744 పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు 240 పరిశోధన విద్యార్థులు ఈ కళాశాల నుంచి డిగ్రీలు అందుకొని వివిధ సంస్థలలో ఉన్నతమైన స్థానాలలో ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తూ వ్యవసాయ రంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఉపకులపతి ఎస్వీ వేదిక్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాణి సదా శివమూర్తి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విద్యార్థులు సన్నద్ధులు కావాలని ముఖ్యంగా వ్యవసాయ రంగంలో స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి సారించి నూతన ఆవిష్కరణలో చేపట్టి వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనడంలో కీలక పాత్ర వహించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వ్యవసాయ వర్సిటీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరో బీన్స్ కమిటీ ప్రవేశపెట్టిన సిలబస్ ఆధారంగా విద్యాబోధనలో సమూలమైన మార్పులు చేపట్టామని తద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం పెంపొందించే విధంగా వివిధ నైపుణ్య అభివృద్ధి కోర్సులను కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ వి సుమతి,వెటర్నరీ కళాశాల అసోసియేట్ డాక్టర్ జగపతి రామయ్య,కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత దేశాన్ని ప్రపంచ పటంలో నిలిపిన మోదీ : కోలా



శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త : భారతదేశాన్ని సర్వతో ముఖాభివృద్ధితో పాటు నిరుపేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ 11 ఏళ్ళు పరిపాలించిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ పటంలో కీలకంగా మార్చారని రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ అన్నారు. సోమవారం జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జి వర్ధంతి' సందర్భంగా ఎన్‌వియస్ కళ్యాణ మండపంలో భారీ ఎత్తున కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ముందుగా ముఖర్జి చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జి ఆశయాల నరేంద్రమోదీ పూర్తి చేసారని వివరించారు.11 సంవత్సరాల పాటు దేశానికి సుపరిపాలన అందించిన ప్రజా సేవకుడు నరేంద్రమోదీ అన్నారు.బిజెపి నాయకులు దేశం కోసం పాటు పడుతున్నారన్నారు. ఒకే ప్రధాని, ఒకే జెండా, ఒకే చట్టం' అనే నినాదాన్ని నాడు శ్యాంప్రసాద్ ముఖర్జి ప్రతి పాదిస్తే దానిని ప్రధాని నరేంద్రమోదీ ఆచరించి చూపారన్నారు.ఈ కార్యక్రమాల్లో కోలా ఆనంద్‌తో పాటు జిల్లా, నియోజకవర్గ నాయకులు బి.చంద్రప్ప, ఎం. సుబ్రమణ్యంరెడ్డి, కండ్రిగ ఉమ, శైలజ, కె. గోపాల్, ప్రజ్ఞశ్రీ, భర్గీతి వెంకటేష్, ఆర్ హరీష్‌రెడ్డి, వేడాం కృష్ణయ్య, గరికపాటి రమేష్, కోనేటి అయ్యప్ప, పుణ్యం ఢిల్లి,ధర్మయ్య, కూనాటి నాగరాజు, పుల్లయ్య నాయుడు, యతీష్, రవి ఆచారి, కుమార్‌నాయుడు, రవితేజ, నాగరాజు,గోపాల్ ఢిల్లి,రాజనాల తదితరులు పాల్గొన్నారు.